RNI Reg-No.APTEL/2005/19204

ESTD : 1996

# నేటి మనదేశం

తెలుగు దినపత్రిక

Simultaneously published from Tirupati, Vijayawada, Visakhapatnam & Hyderabad

https://netimanadesam.com/

సంపుటి :21 సంచిక 51 తిరుపతి సంపాదకులు: కె.యస్.రంగశాయి శుక్రవారం 20-2-2026 పేజీలు :8 వెల: 1-00

శ్రీవిశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, తిథి ॥తదియ మ॥ 3.33, ఉ.భా. రా ॥9.13, వర్జ్యం ఉ॥7.11 - 8.44, దుర్ముహూర్తం ఉ॥8.50-9.35, శుభ సమయం ఉ॥ 7.30-9.00, రాహుకాలం ఉ॥10.30-12.00, సూర్యోదయం ఉ॥ 6.34, సూర్యాస్తమయం సా॥ 5.55 గం॥

## బిసి రిజర్వేషన్లపై కీలక నిర్ణయం


రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో డెడికేషన్ కమిషన్

2లో

## మన ఆలోచనలకు అందనంతగా ఎఐ

-మానవ అభివృద్ధిలో ఎఐది కీలక భూమిక -భారత్‌లో ఎఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది

-ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 (ఆర్‌ఎన్‌ఎ):** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు. మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేథను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేథకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేథను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన మిగతా 2లో..



# అధిక వడ్డీ రుణాలపై వడ్డీ తగ్గింపు

- ఏటా రూ.2 వేల కోట్లు ఆదా అయ్యేలా చర్యలు
- మైనింగ్ శాఖలో 33 శాతం ఆదాయం మెరుగు
- ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరుగుదల
- వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్'
- అసెంబ్లీలో బడ్జెట్ సమాధానంలో మంత్రి పయ్యావుల కేశవ్

**అమరావతి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతున్నామని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. సుమారు రూ.2 వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏడాదికి రూ.2 వేల కోట్లు ఆదా అయితే.. చాలా పథకాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగిందని వివరించారు. గత ప్రభుత్వంలో గనులు, ఎక్సైజ్ ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లిందని వైసీపీపై పయ్యావుల విమర్శలు గుప్పించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై మిగతా 2లో..

## దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్

-కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

-ఐదుగురు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు



**రాయపూర్, ఫిబ్రవరి 19 (ఆర్‌ఎన్‌ఎ):** ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత, ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మిగతా 2లో..

## ఉచిత పథకాలపై మరోమారు సుప్రీం సీరియస్

-ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం... -పేదలకు విద్య, తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే

-చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 (ఆర్‌ఎన్‌ఎ):** దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయిలో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశ మయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది. పేదలకు విద్య, కనీస అవసరాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని కోర్టు అంగీకరించింది. అయితే, పెద్ద పెద్ద భూస్వాములకు కూడా ఉచిత విద్యుత్



అందించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. 'సౌకర్యం కావాలనుకున్నప్పుడు డబ్బులు చెల్లించాలి కదా! పెద్ద భూస్వాములు ఉచితం అని అనవసరంగా లైట్లు, మెషీన్లు వాడుతున్నారు' అని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందే ఉచిత పథకాలను ప్రకటించే సంస్కృతిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు, సామాజికవేత్తలు తమ సిద్ధాంతాలను పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికింది. ప్రభుత్వం ఇచ్చే ఉచితాల వెనుక ఉన్నది ప్రజల కష్టార్జితమైన పన్నుల సొమ్ము అని కోర్టు గుర్తు చేసింది. రాష్ట్రాలు అప్పుల్లో ఉన్నప్పటికీ ఉచిత పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది. రాష్ట్రాలు వసూలు చేసే ఆదాయంలో కనీసం 25 శాతాన్ని రాష్ట్ర అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు ఎందుకు ఉపయోగించకూడదని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, 'ఉచితాలు ఎన్నాళ్లు కొనసాగుతాయి?' అన్న సుప్రీంకోర్టు ప్రశ్న ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలుగా మారింది. సంక్షేమం పేరుతో ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని అత్యున్నత న్యాయస్థానం పరోక్షంగా హెచ్చరించింది.

## కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ.139 కోట్లు

- రూసా కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశాం
- అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్



**అమరావతి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ.139 కోట్ల నిధులు మంజూరు చేశామని... దాంట్లో రూసా కింద రూ.55 కోట్లు ఖర్చు చేశామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఏ కార్యక్రమం చేసినా క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ తీసుకుంటున్నామని తెలిపారు. ఏపీ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ఆరో రోజు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాలతో సభను మొదలుపెట్టారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు. కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. కర్నూలు పార్లమెంట్ చుట్టు పక్కల ఎక్కవ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. క్లస్టర్ యూనివర్సిటీల్లో ఫోకస్ స్జబెక్టులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. అందుకే స్పెషలైజేషన్‌లపైనా శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. బ్యాలెన్స్ పనులు వచ్చే అకాడమిక్ ఇయర్‌లో పెండింగ్ నిధులు మంజూరు చేస్తామని మంత్రి లోకేశ్ సభలో మిగతా 2లో..

## డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు

- కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పాటు
- ఇండియా ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో టెక్ దిగ్గజాల వెల్లడి
- విశాఖ మీదుగా ఐఐటి ఖరగ్‌పూర్‌కు వెళ్లేవాడిని
- అదే విశాఖలో ఇప్పుడు గూగుల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం
- ఎఐ సదస్సులో గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 (ఆర్‌ఎన్‌ఎ):** డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోందని, ఏఐ కేంద్రంగా మారుతోందని పలుదేశాల ప్రతినిధులు ప్రశంసించారు. ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ మేధ సదస్సుకు భారత్ వేదికైంది. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో 118 దేశాలు పాల్గొన్నాయి. గురువారం జరిగిన సదస్సు అధికారిక ప్రారంభ కార్యక్రమంలో పలువురు దేశాధినేతలు, టెక్ దిగ్గజాలు పాల్గొని కీలక ప్రసంగం చేశారు. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వ్యవస్థను వృద్ధి పథంలో నడిపిస్తాయి. ఏఐ నిర్మాణం అందరికీ చాలా ఉపయోగంగా ఉంటుంది. భారత్‌ను సందర్శించిన ప్రతిసారీ మార్పుల వేగం చూసి ఆశ్చర్యపోతున్నా. విద్యార్థిగా ఉన్నప్పుడు ఐఐటీ ఖరగ్‌పూర్‌కు విశాఖ మీదుగా వెళ్లేవాడిని. అదే విశాఖ తీరంలో ఇప్పుడు గూగుల్ ఫుల్ స్టాక్ ఏఐ



హబ్ ఏర్పాటవుతోంది' అని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తెలిపారు. డిజిటల్ రంగంలో భారత్ విప్లవాత్మక మార్పులు సాధిస్తోంది. గతంలో భారత్‌లో బ్యాంకు ఖాతా తెరవాలంటే సమస్యగా ఉండేది. ప్రస్తుతం ఎలాంటి పత్రాలు లేకుండానే బ్యాంకు ఖాతా తెరవగలుగుతున్నారు. ఫోన్‌లోనే బ్యాంకు ఖాతా తెరిచే సౌలభ్యం వచ్చింది. 140 కోట్ల మంది ప్రజలకు భారత్ డిజిటల్ ఐడెంటిటీ తీసుకొచ్చింది. ఆవిష్కరణల పథంలో అందరూ కలిసి ముందుకు సాగాలి. ప్రతినెలా 20 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. 500 మిలియన్ల మందికి డిజిటల్ హెల్త్ ఐడీలు ఇచ్చారని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ప్రశంసించారు. ఏఐ కృత్రిమమైనది కాదు.. వాస్తవమైనదని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. ఏఐ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు మిగతా 2లో..

## ఉప్పాడ తీర ప్రాంత అభివృద్ధే లక్ష్యం

- అన్నిశాఖల సమన్వయంతో ప్రణాళికలు
- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**అమరావతి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార సోదరుల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా సమగ్ర ప్రణాళికను ంా పొాందించినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఈ ప్రణాళికలకు రూపొందించినట్లు చెప్పారు. 'గతేడాది అక్టోబర్ మిగతా 2లో..



## ఆశ్రమం నిర్వహణ చాలా బాగుంది

-కానూరు వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన జస్టిస్ లావు నాగేశ్వరావు



**విజయవాడ, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పూర్వ జస్టిస్ లావు నాగేశ్వరావు గారు కానూరు వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించడం జరిగినది. ఆశ్రమంలో ఉన్న మిగతా 2లో..

నేటి తరం వారిపై, ఆధునిక యువత పైనే నాకు విశ్వాసం. వారి నుండే నా కార్యనిర్వాహకులు రాగలరు. సింహాల వలె వారు సమస్యలన్నింటిని పరిష్కరిస్తారు.

# పరిశ్రమలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలన్నది సీఎం ఆలోచన

## -ఐసిసి వార్షిక సమావేశంలో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




**తిరుపతి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తాజ్ హోటల్‌లో గురువారం జరిగిన ఐసిసి తిరుపతి జోన్ వార్షిక సమావేశం 2025-26లో ఐసిసి తిరుపతి జోన్ చైర్మన్ జగన్నాథ అనిరుద్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకృష్ణ, అపెక్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, శ్రావణ షిప్పింగ్ మేనేజింగ్ డైరెక్టర్ సాంబశివరావు, రావండ్స్ కంట్రోల్ శ్రావణ షిప్పింగ్ మేనేజింగ్ డైరెక్టర్ సాంబశివరావు, CII తిరుపతి జోన్ రావండ్స్ కంట్రోల్ సీఈవో దామోదర నాయుడు, కజారీ సిరమిక్స్ లిమిటెడ్ సిఒఒ ఎస్‌పి రాజేంద్ర, అమర హాస్పిటల్ మేనేసింగ్ డైరెక్టర్ డా.రమాదేవి లతో కలిసి'తిరుపతి జిల్లా -పారిశ్రామిక మార్పు' అంశంపై విస్తృ స్థాయిలో చర్చించారు. కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ 'తిరుపతి జిల్లా -పారిశ్రామిక మార్పు' అంశాన్ని ఐసిసి సమయోచితంగా ఎంపిక చేసిందన్నారు.గత 15-20 సంవత్సరాల్లో నెల్లూరు, తిరుపతి, చెన్నై మధ్య ఉన్న ఈ త్రిభుజ ప్రాంతం పారిశ్రామిక రంగంలో వేగవంతమైన అభివృద్ధిని సాధించిందనీ, అంతకు ముందు ఈ ప్రాంతంలో పెద్దగా పరిశ్రమలు లేవన్నారు. లియో వర్ష్, నాయుడుపేట, జువీజ, కృష్ణపట్నం వంటి ప్రాంతాలు ఉన్నా అవి పెద్దగా అభివృద్ధి చెందలేదని. ప్రస్తుతం రామాయపట్నం, గాజులమండ్యం వంటి ప్రాంతాలు వేగంగా ఎదుగుతున్నాయన్నారు. 2004 తర్వాత ఉద్యానవన రంగంలో సంస్కరణలు, మైక్రో ఇరిగేషన్ సదుపాయాల వల్ల మామిడి వంటి పంటల ఆధారంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు 2005-2015 మధ్య కాలంలో విస్తరించాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ ప్రాంతాన్ని మ్యాప్‌పై గీసి, ఇక్కడ ఏర్పడే పారిశ్రామిక ప్రాంతాలను గుర్తించారని, ఈ ప్రాంతం రాబోయే 10-15 సంవత్సరాల్లో దేశానికి ప్రధాన పారిశ్రామిక ఇంజిన్‌గా మారాలనేది ఆయన ఆకాంక్ష అని అన్నారు. ఈ ప్రాంతం చెన్నై, బెంగళూరు వంటి రెండు మెట్రో నగరాలకు ఫీడర్ ప్రాంతంగా ఉందని, తిరుపతి, చెన్నై రెండు విమానాశ్రయాలు, ప్రధాన పోర్టులు, బలమైన రైల్వే నెట్‌వర్క్, నాలుగు లైన్ల జాతీయ రహదారులు, గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలు ఈ ప్రాంతానికి అదనపు బలం అని అన్నారు. గతంలో తిరుపతి నుంచి నాయుడుపేటకు వెళ్లాలంటే రెండు గంటలు సమయం పట్టేదనీ ఇప్పుడు కలెక్టర్ కార్యాలయం నుంచి కేవలం 50-55 నిమిషాల్లో చేరుకునేలా జాతీయ రహదారి అభివృద్ధి జరిగిందని, ఇది ప్రజల రోజువారీ జీవితాన్ని సులభతరం చేసిందన్నారు. సాగరమాల రోడ్ల కింద నాలుగు ప్రధాన రహదారి ప్యాకేజీలు అమలులో ఉన్నాయని, మొత్తం రూ.6 వేల కోట్లకు పైగా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ వే ఇప్పటికే దాదాపు పూర్తయిందని, మదనపల్లె తిరుపతి రోడ్డు, కడప-రేణిగుంట రోడ్డు వంటి అనుసంధాన మార్గాలు కూడా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.తిరుపతి జిల్లాలో సుమారు రూ.6500 కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని, రేణిగుంట బైపాస్, ఏర్పేడు-పూడి గ్రీన్‌ఫీల్డ్ రైల్వే లైన్, తిరుపతి, కరకంబాడి డబ్లింగ్ వంటి పనులు కొనసాగుతున్నాయన్నారు. బెంగళూరు-చెన్నై, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు మార్గాలు కూడా ఈ ప్రాంతం గుండా వెళ్లనున్నాయనీ,పారిశ్రామిక అభివృద్ధికి అనుగుణంగా పరిశ్రమలకు భూకేటాయింపులు వేగంగా జరుగుతున్నట్లు కలెక్టర్ చెప్పారు. భూమి కేటాయింపులు పొంది ఇప్పటికే ఉత్పత్తిని ప్రారంభించిన పరిశ్రమలను ప్రత్యక్షంగా చూడడం జరిగిందని, నాయుడుపేట ఇండస్ట్రియల్ పార్క్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత డిమాండ్ ఉన్న ప్రాంతంగా మారిన నేపథ్యంలో, పర్యాటక రంగం కూడా తిరుపతి జిల్లాలో వేగంగా విస్తరిస్తుందన్నారు. తిరుపతి పట్టణంలోనే గత నాలుగేళ్లలో సుమారు 8900 హోమ్‌స్టేలు ఏర్పాటయ్యాయని వాటి ఆక్యుపెన్సీ రేటు సుమారు 65 శాతంగా ఉందన్నారు.. నాలుగు, ఐదు నక్షత్ర హోటళ్లు కూడా వస్తున్నాయని, నోవోటెల్-ఐబిస్, కోర్ట్‌యార్డ్ మారియట్, లెమన్ ట్రీ ప్రీమియర్ వంటి హోటళ్లు త్వరలో సేవలు ప్రారంభించనున్నాయని, తిరుపతిని డెస్టినేషన్ వెడ్డింగ్ కేంద్రంగా అభివృద్ధి చేయడానికి కూడా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ఆర్థిక మండలి కేంద్రంగా ఇప్పుడు తిరుపతి జిల్లా ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సాధించాయని తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో ఈ ప్రాంతం గొప్ప మార్పును చవిచూడబోతోందన్న పూర్తి నమ్మకం తనకు ఉందని తెలిపారు. పరిశ్రమలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆలోచన అని, పరిశ్రమల అభివృద్ధి అగ్ర ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.


# తిరుపతి జిల్లా

## 25 లోగా యూనిఫైడ్ కుటుంబ సర్వేను పూర్తి చేయండి

### - జిల్లా ఎస్‌జిఎస్ డబ్ల్యూ అధికారి జివి నారాయణరెడ్డి



**రామచంద్రపురం, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):**జిల్లాలో యూనిఫైడ్ కుటుంబ సర్వేను 25 లోగా పూర్తిచేయాలని జిల్లా స్వర్ణ గ్రామ, వార్డు అధికారి జీవి నారాయణరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండలంలోని సి రామాపురం, నెన్నూరు స్వర్ణ గ్రామ కార్యాలయాలను స్థానిక ఎంపీడీవో పులిరాం సింగ్, డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి లతో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయ సిబ్బంది యూనిఫైడ్ కుటుంబ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం స్వర్ణ గ్రామం ద్వారా చేపడుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షరాంధ్ర, ఈకేవైసీ, ఇంటి పన్నులు వసూళ్లుమొదలగు అంశాలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్షరాంధ్ర వాలంటరీ రిజిస్ట్రేషన్, సీనియర్ సిటిజెన్ల ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. ఇంటి యజమానులు ఇంటి పనులకు నగదు రూపంలో ఎవరికి చెల్లించరాదని కోరారు. ఇంటి పనులు చెల్లించిన వారికి రసీదులు అందజేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సి.రామాపురం గ్రామపంచాయతీలోని ఆర్ సి పురం ఎస్టి కాలనీ, అవఅ-ప్తబబ గ్రామపంచాయతీలోని పాత కందులవారిపల్లి గ్రామాలలో నందు ఎస్‌జిఎస్ డబ్ల్యు అధికారి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను తనిఖీ చేసి సచివాలయం సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. యూనిఫైడ్ కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

## హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**గూడూరు, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):**ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హిందూ చైతన్య వేదిక కన్వీనర్ మల్లికార్జున మాట్లాడుతూ "హిందూ హృదయ సామ్రాట్ హిందువుల ఆరాధ్య దైవం మరాఠా యోధుడు భరతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పట్టణం నందు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ బైక్ ర్యాలీలో 200 బైకులు పాల్గొన్నాయి అన్నారు. లోక కళ్యాణం కోసం హిందువులందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రపంచమంతా హిందుత్వం పెరుగుతోందని ప్రపంచ శాంతి కోసం హైందవ ధర్మం ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. భవాని మాత ఆశీస్సులతో హిందూ సామ్రాజ్య స్థాపన కోసం అహర్నిశలు కృషి చేసి తన జీవితం మొత్తం హైందవ ధర్మాన్ని కాపాడుటకై ప్రాణాలు అర్పించిన మహావీరుడు ఛత్రపతి శివాజీ అని, ఆ మహనీయులను ఆదర్శంగా తీసుకొని హిందువులందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు యుగంధర్ ,కిషోర్, జయరామ్, చంద్రనీల్, ప్రసాద్ రెడ్డి, రాజేష్, దయాకర్, మనోజ్, బాలకృష్ణ నాయుడు, కిరణ్, సురేందర్ రెడ్డి, బైరప్ప పాల్గొన్నారు.

## చిన్నారి హత్య ఘటన అత్యంత విషాదకరం

**కడప, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మదనపల్లె లో ఏడేళ్ల చిన్నారి హత్య ఘటన అత్యంత విషాదకరమని,మైనర్ బాలికను అత్యాచారం చేసి ఆపై డ్రమ్ములో దాచిన నీచుడు కులవర్ధన్ అని కాంగ్రెస్ పార్టీ యువ నేత వెన్ను పూస మధురెడ్డి అన్నారు.బుధవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.హోమ్ మంత్రి అనిత వంగలపూడి చేతగాని తనం వలన ఇంకెంత మహిళలు బలి కావాలని ఆయన ప్రశ్నించారు.'ఒక మహిళా హోమ్ మంత్రిగా నేను నా రాష్ట్ర మహిళలను కాపాడుకుంటున్నా' అని, ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సాక్షిగా చెప్పగలరా అని నిలదీశారు.ఇలాంటి సంఘటనలు గంటకు 5 జరుగుతున్నట్లు స్వయానా మంత్రి అసెంబ్లీలో చెప్పారని అయితే వాటిపై తీసు కున్న చర్యలు ఏంటో మంత్రి చెప్పాలన్నారు.ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తక్షణమే సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# సంక్షేమ శాఖల అధికారులు, ప్రిన్సిపాళ్లుతో జిల్లా కలెక్టర్ వర్చువల్ సమీక్ష

**అనంతపురం,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** హాస్టళ్లలో అమలవుతున్న మెనూ విధానం, వార్డెన్లు, ప్రిన్సిపాళ్ల పనితీరు, హాస్టళ్లలో పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలపై జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సమగ్రంగా సమీక్షించారు. కలెక్టర్ మెనూ అమలులో ఎలాంటి డివియేషన్లు ఉండకూడదని స్పష్టంగా ఆదేశించారు. ఇన్‌చార్జ్ హాస్టళ్లలో ఉన్నప్పటికీ వార్డెన్లు తప్పనిసరిగా ప్రతిరోజూ కనీసం ఒక పూట హాస్టల్‌ను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలను పరిశీలించాలని సూచించారు. హాస్టళ్లలో తాగునీటి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, అవసరమైన వాటర్ ప్యూరిఫైయర్లు సిఎస్‌ఆర్ నిధుల ద్వారా త్వరలో అన్ని హాస్టళ్లకు అందించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అప్పటివరకు శుభ్రమైన తాగునీరు విద్యార్థులకు నిరంతరం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 10వ తరగతి "100 డేస్ ప్రోగ్రామ్"లో అధికారులు పూర్తి స్థాయిలో భాగస్వాములు కావాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించాలని, అనారోగ్య పరిస్థితులు తలెత్తిన వెంటనే తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి, సమయానికి ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. బాలికల హాస్టళ్లలో రాకపోకలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. హెల్త్ చెకప్‌లు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారులు, గురుకుల జిల్లా కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్లు మరియు మూడు సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గోరంట్ల తహసీల్దార్ కార్యాలయంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**అనంతపురం, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** గోరంట్ల తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం అధికార వర్గాల్లో చర్చనీయాంశమైంది. ముందస్తు సమాచారం లేకుండా జరిగిన ఈ సందర్శనలో కార్యాలయ పనితీరు, ప్రజా అమలు విధానాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కలెక్టర్ పిజిఆర్ఎస్, జనన ధృవీకరణ పత్రాలు, మరణ ధృవీకరణ పత్రాలు, హాజరు రిజిస్టర్లు, పెండింగ్ ఫైళ్ల వివరాలు, రెవెన్యూ క్లినిక్ ,రెవెన్యూ సంబంధిత అభ్యర్థనల పరిష్కార స్థితిని సమీక్షించారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఫిర్యాదులు తెలుసుకున్నారు. సేవలు ఆలస్యం కాకుండా సమయపాలన పాటించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లా లోని అన్నీ తహసీల్దార్ ఆఫీస్‌లో నందు గాని రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ నందు గానీ ఎవరైనా అనధికారిక వ్యక్తులు ఉన్నచో తగు చర్యలు తోసుకోబడునని కలెక్టర్ తెలియజేశారు. "ఎమ్మార్వో కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నట్లు గుర్తించిన కలెక్టర్, ఆ లోటును తీర్చేందుకు తక్షణమే అవసరమైన సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు. ఆకస్మిక తనిఖీతో సిబ్బంది అప్రమత్తమై, కార్యాలయ పనితీరులో మరింత క్రమశిక్షణ పాటించాల్సిన అవసరాన్ని గుర్తించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ గారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో గోరంట్ల తహసీల్దార్ మధు నాయక్, వీఆర్‌వో, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ కానిస్టేబుళ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## - కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ పి జగదీష్



**అనంతపురం, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):**జిల్లా పోలీస్ డిటిసిలో శిక్షణ పొందుతున్న 101 మంది ట్రైనీ కానిస్టేబుళ్లతో జిల్లా ఎస్పీ పి జగదీష్ గురువారం సమావేశమయ్యారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని శిక్షణలో భాగం చేయాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ ల్యాబ్ ద్వారా శిక్షణార్థులు సైబర్ అవగాహన, డిజిటల్ రికార్డులు, నూతన పోలీసింగ్ విధానాలపై ప్రాక్టికల్ పరిజ్ఞానం పొందగలరని ఎస్పీ పేర్కొన్నారు. శిక్షణార్థుల వసతులపై ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎస్పీ వసతి గృహాలు, భోజనశాల, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. భోజనం నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, శిక్షణార్థులతో కలిసి భోజనం చేయడం ద్వారా వారిలో ఆత్మీయతను పెంపొందించారు. భోజనం రుచి చూసి ఆహారం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. పరిశుభ్రత, పోషకాహారం ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. శిక్షణార్థుల ఆరోగ్యం మరియు శ్రేయస్సు పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అనంతరం... శిక్షణార్థులతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో ఇండోర్, ఔట్‌డోర్ శిక్షణా కార్యక్రమాల పురోగతిని ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. తరగతుల నిర్వహణ, ఫిజికల్ ట్రైనింగ్, డ్రిల్, చట్టాలపై అవగాహన వంటి అంశాలపై శిక్షణార్థులతో చర్చించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా డిటిసి డీఎస్పీ దృష్టికి తీసుకురావాలని సూచిస్తూ, స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి అవకాశం కల్పించారు. శిక్షణతో పాటు మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాద, చట్టపరమైన అవగాహన వంటి అంశాలు ప్రతి కానిస్టేబుల్‌కు అత్యంత ముఖ్యమని ఎస్పీ పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయడం పోలీస్ విభాగపు ప్రధాన బాధ్యత అని, చట్ట పరిధిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో డిటిసి డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, సిఐ యువరాజు, ఆర్‌ఐలు మధు, పవన్ కుమార్, పలువురు ఎస్‌ఐలు, ఆర్ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల హక్కుల సాధన కోసం 27న "చలో విజయవాడ" :పీడీఎస్‌యూ




**కడప , ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):**విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.6,400 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న "చలో విజయవాడ" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్ యు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న తెలిపారు. గురువారం నగరంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఛలో విజయవాడ గోడ పత్రికలను ఆవిష్క రించారు.ఈ సందర్భంగా అంకన్న మాట్లాడుతూ విద్యార్థుల స్కాలర్షిప్‌లకు శాపంగా మారిన జీవో నంబర్ 77ను వెంట నే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న 4,200 పోస్టులను భర్తీ చేయాలన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్సు, కాస్మోటిక్ చార్జీలు పెంచి ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లలో విద్యా రంగానికి కనీసం 10నుండి 30 శాతం వరకు నిధులు కేటాయిం చాలని కోరారు.ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయకపో వడంతో కళాశాలలు విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నాయని, హాల్ టికెట్లు, సర్టిఫికెట్లు ఇవ్వడంలో అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా, నగర నాయకులు వసుంధర, హర్షిని, ఖ్యాతిని, రాణి, భార్గవి, అర్చన, జెస్సికా, మనోజ్, మహేశ్, అఖిల్, మ న్సూర్, సలీం, భాస్కర్, శ్రీనివా సులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అజెండా పై చర్చించి నిర్ణయాలు తీసుకున్న స్టాండింగ్ కమిటీ



**కడప ,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** స్థానిక నగరపాలక సంస్థ లోని మేయర్ ఛాంబర్ లో కమిటీ సభ్యులు చెన్నయ్య, మల్లి కార్జున , నాగమ్మ ,గుత్తి రెడ్డి అంక మ్మ ,అజమ తుల్లాల తో స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశం అజెం డా పై చర్చించి స్టాండింగ్ కమిటీ చైర్మన్ ,కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్ తగు నిర్ణయాలు తీ న ం క ం న్నా ర ం . ఈ సమావేశంలో నగర పాలకసంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, డిప్యూటీ కమిషనర్ రాంబాబు, ఎస్ ఇ చెన్నకేశవ రెడ్డి , సి పి శైలజా సెక్రెటరీ నరసా రెడ్డి, ఎం హెచ్ ఓ రమేష్ ఎం ఈ ఆర్ ఓ లు కన్న య్య ,రాజా శేఖర్ , మేనేజర్ భాస్కర్ గౌడ్ డీఈ లు దిల్షాద్ , కిరణ్ కుమార్ , సుధాకర్ నాయక్ , బాల మల్లేష్ , కృష్ణ కుమా ర్,ఏటి వోరాధిక , రాజు సిఎం ఎం రాజే శ్వరి తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లేకుండా ఫార్మసీ కళాశాలలకు అనుమతులు :ఆర్‌ఎస్‌ఎఫ్




**కడప, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అడ్డగోలుగా ఫార్మసీ కళాశాలలు నడుపుతున్న యాజమాన్యాలు అనేక అవకతవకలు,అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారాయని ఆర్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డిఎం ఓబులేసు ఆరోపించారు.ఈ కారణంగా ప్రజా ఆరోగ్యానికే ముప్పు పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.గురువారం కడప నగరంలోని ఆర్ఎస్ ఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓబులేసు యాదవ్,ఏపీ ఫార్మా జేఏసీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ సింగనమల సుమన్ లు మాట్లాడుతూ రాష్ట్రములోని ఫార్మసీ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి ఇష్టారాజ్యంగా నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవా లని,కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలను డిమాండ్ చేశారు.ఈ సమా వేశంలో ఏపీ ఫార్మా జేఏసీ నాయ కులు నరసింహ, రెవల్యూషనరీ స్టూడెంట్ ఫోరం జిల్లా అధ్యక్షులు సి. వంశీ, ప్రధాన కార్యదర్శి సాయి,నగర అధ్యక్షుడు బాలు తదితరులు పాల్గొన్నారు.



## కడపలో ఛత్రపతి శివాజీ శోభాయాత్ర

**కడప , ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మరాఠా సామ్రాజ్య స్థాపకుడు హిందూ స్వరాజ్య ఆవిర్భావానికి పునాది వేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయం తి సందర్భంగా కడప నగరం లో గురువారం ఘనంగా నిర్వహించారు. భవాని నగర్ పోలేరమ్మ ఆలయం నుండి శోభాయాత్ర ప్రారంభ మైంది.ఇందులో కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి లు పాల్గొని శివాజీ మహారాజ్ ప్రతిమకు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.

డప్పులు , తాళాలు, మంగళ వాయిద్యాలతో ఉత్సాహంగా సాగిన శివాజీ శోభాయాత్రలో కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు సుబ్బరా యుడు, బాలస్వామిరెడ్డి, శ్రీనివా సులు రెడ్డి, వైఎస్‌ఆర్సీపీ నాయ కులు వాసు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్‌ని, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుని మర్యాదపూర్వకంగా కలిసిన చల్లా బాబు రెడ్డి



**పుంగనూరు,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్‌ని విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుంగనూరు నియోజకవర్గంలో జరుగుతున్న పలు సమస్యలపై అదేవిధంగా జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి చర్చించారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ గౌరవనీయులు రఘురామకృష్ణ రాజుని పలువురు ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్, రొంపిచర్ల మండల అధ్యక్షులు ఉయ్యాల రమణ, మాజీ సర్పంచ్ రవి నాయుడు, కుమార్ రెడ్డి, శేషాద్రి నాయుడు పాల్గొన్నారు.

## పీఏబీఆర్ డ్యామ్‌లో మోటార్ మరమ్మతులకు రూ.3.50 కోట్లను మంజూరు

### - రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పీఏబీఆర్ డ్యామ్‌లో రా వాటర్ పంపింగ్ కోసం అత్యవసరంగా మోటార్ మరమ్మతులకు, కొత్త మోటార్ ఏర్పాటుకు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూ.3.50 కోట్లను మంజూరు చేయించారు. పీఏబీఆర్ డ్యామ్‌లో రా వాటర్ పంపింగ్ కోసం రెండు మోటార్లు ఉన్న స్థానంలో ఒక మోటార్ పూర్తిగా చెడిపోయి, ఒక మోటార్ తోనే పంపింగ్ చేయడం జరుగుతోండగా, అత్యవసర పరిస్థితుల్లో మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో రూ.3.50 కోట్లను మంజూరు చేయించారు. ఈ మేరకు పీఆర్‌డఆర్ శాఖ ద్వారా ఎన్ఎస్ఆర్డిడబ్ల్యుఎస్పి కింద ప్రత్యేక మరమ్మతుల కింద రూ.3.50 కోట్లను మంజూరు చేయడం జరిగిందని పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తాగునీరు, సాగునీరు అందించడంపై గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పీఏబీఆర్ డ్యామ్‌లో రా వాటర్ పంపింగ్ కోసం రూ.3.50 కోట్లను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. పీఏబీఆర్ డ్యామ్‌లో రా వాటర్ పంపింగ్ కోసం అత్యవసరంగా మోటార్ మరమ్మతులకు, కొత్త మోటార్ ఏర్పాటుకు రూ.3.50 కోట్లను మంజూరు చేయించడం పట్ల మంత్రి పయ్యావుల కేశవ్‌కి, రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి

**తిరుపతి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బిజెపి నాయకులు గురువారం తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. తిరుమల బైపాస్ రోడ్ పిల్లర్ నెంబర్ 42 వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గుండాల గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ చత్రపతి శివాజీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా రాజ్యపాలన సాగించారని తెలిపారు. ముస్లింలు సైతం తన సైన్యంలో చేర్చుకుని అన్ని వర్గాలకు అండగా నిలిచిన మహావీరుడు చత్రపతి శివాజీ అని కొనియాడారు. ఆయన వీరగాధలను స్మరించుకుంటూ స్వరాజ్య సాధనలో ఆయన చూపిన ధైర్యం, పరాక్రమం, పరిపాలనా దక్షత గురించి వివరించారు. యువత శివాజీ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, ధర్మరక్షణ, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి తిరుపతి నార్త్ మండల అధ్యక్షుడు లోక ప్రభాకర్ నాయుడు, బీజేపీ తిరుపతి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎస్. మస్తాన్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు మల్లారపు రవిప్రసాద్, బీజేపీ ఎస్సీ మోర్చా నార్త్ మండల అధ్యక్షులు పాటూరు మనోజ్, బీజేపీ సెంట్రల్ మండల ఉపాధ్యక్షుడు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, బీజేపీ నాయకులు ఎల్ కృష్ణయ్య రాంకుమార్, పురుషోత్తం రెడ్డి, కిషోర్ రాయల్, ఆర్ఎస్ఎస్ నాయకులు కీర్తి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## చౌడసముద్రంలో కేబుల్ వైర్, స్టార్టర్ చోరీ

**ములకలచెరువు, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** చౌడ సముద్రం గ్రామంలోని బీసీ కాలనీలో బుధవారం రాత్రి పంచాయతీకి చెందిన స్టార్టర్ కేబుల్ వైర్ గుర్తుతెలియనే వ్యక్తులు చోరీ చేశారు. బీసీ కాలనీ వెనక పొలాల్లో స్టార్టర్‌ను పగలగొట్టి, అందులోని రాగి వైరు ఫీజు క్యారియర్లను, కేబుల్ వైర్లను కతరించికెళ్లారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ రాంబాబు మొలకలచెరువు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేబుల్ వైరు స్టార్టర్ రూ.20 వేలు విలువ చేస్తుందని తెలిపారు. గతంలో కూడా ఇదేవిధంగా కేబుల్ వైర్ స్టాటర్ పెట్టే చోరీకి గురి అయినట్లు సర్పంచ్ తెలిపారు.

## విద్యార్థులు విద్యపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలి: ఎస్సై

**ములకలచెరువు,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** విద్యార్థులు చిన్ననాటి నుండే విద్యపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునేందుకు కృషి చేయాలని ఎస్సై ప్రతాప్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో నాంది సోషల్ వెల్ఫేర్ ఎంపవర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చైల్డ్ మ్యారేజ్, డ్రగ్స్, ఫోక్ షోకేస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ ప్రదీప్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ, ఎస్సై ప్రతాప్‌లు పాల్గొన్నారు. సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం సంక్షేమ హాస్టల్లో పాఠశాలలు ఏర్పాటు చేసి వారి అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బాలికలకు ప్రత్యేక గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసి విద్యారంగంలో ఉన్నత స్థాయికి బాలికలను చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. బాలికలు కూడా విద్యపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి, సమాజంలో గౌరవంగా బ్రతికేందుకు పునాదులు వేసుకోవాలన్నారు. అనంతరం నాంది స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పసల ప్రసాద్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ స్టేట్ ప్రెసిడెంట్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ కౌన్సిలర్ షకీలా, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సోషల్ వెల్ఫేర్ లావణ్యలు మాట్లాడుతూ బాలికలు సమాజంలో జాగ్రత్తగా ఉండాలని, బాల్య వివాహాలు, డ్రగ్స్, ఫోక్ షోకేస్‌లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కులవర్ధన్ మృతదేహానికి పోస్ట్ మార్టం పూర్తి

### - మున్సిపల్ సిబ్బందికి అప్పగించిన పోలీసులు



**మదనపల్లె,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** చిన్నారి హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు కులవర్ధన్ చెరువులో శవమై తేలిన సంగతి తెలిసిందే. మృతదేహాన్ని బుధవారం మదనపల్లె మార్చురీకి తరలించిన పోలీసులు పోస్ట్ మార్టం ప్రక్రియను పూర్తి చేశారు. కాగా బుధవారం ఉదయం నుంచి గురువారం సాయంత్రం వరకు మృతదేహం కోసం కుటుంబ సభ్యులు కానీ, బంధువులు కానీ, స్నేహితులు కానీ ఎవరూ ముందుకు రాకపోవడంతో మృతదేహాన్ని మార్చురీలోనే భద్రపరిచారు. ఇక మృతదేహం కోసం ఎవరు ముందుకు రాకపోవడంతో గురువారం సాయంత్రం పోలీసులు మృతదేహాన్ని మున్సిపల్ సిబ్బందికి అప్పగించి అంత్యక్రియలు నిర్వహించారు.

## ప్రతి లేఅవుట్ క్రమబద్ధీకరణ కావాలి

### జాయింట్ కలెక్టర్, అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్

**అనంతపురం,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలో ప్రతి లేఅవుట్ క్రమబద్ధీకరణ కావాలని జాయింట్ కలెక్టర్, అహుడా వైస్ చైర్మన్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. నగరంలోని అహుడ కార్యాలయంలో గురువారం అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా)పై సంబంధిత అధికారులతో అహుడ చైర్మన్ టిసి.వరుణ్, సెక్రటరీ జి.రామకృష్ణారెడ్డితో కలిసి జాయింట్ కలెక్టర్,అహుడా వైస్ చైర్మన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌చ అహుడా వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఎంఐజి లేఅవుట్‌లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి ఫ్లాట్ కొనుగోలుదారునికి మెరుగైన సేవలను అందించాలన్నారు. అక్రమంలో లేఅవుట్లను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనధికార లేఅవుట్లు మరియు ప్లాట్ల నియంత్రణ పథకం కింద అనధికార లేఅవుట్లు/ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొనుటకు అవకాశం కల్పించామని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. అథరైజ్డ్ లేఅవుట్లలో మూడేళ్ల తరువాత తక్కువ పురోగతి ఉన్న వాటిపై చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ లో అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంఐజి పేమెంట్లు, రిజిస్ట్రేషన్ లపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అహుడ పిఓ ఇషాక్,ఇంజినీర్ దుష్యంత్, ఈఓ అరుణ కుమారి, ఏఓ రవిచంద్రన్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, జెపిఓ హరీష్ చౌదరి, డీఈ రేవంత్, సర్వేయర్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నాప్ కేసులో నలుగురు అరెస్ట్



**తిరుపతి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టిఎంసి కళ్యాణమండపం వద్ద జరిగిన కిడ్నాప్ కేసులో ఈస్ట్ పోలీసులు నలుగురు ముద్దాయిలను అరెస్టు చేశారు. బాధితుడు అఖిల్ ఈనెల 11న తెల్లవారుజామున సంకల్ప హాస్పిటల్ సమీపంలో నడుచుకుంటూ వెళుతుండగా నిందితులు కిడ్నాప్ చేశారు. బాధితుడికి మత్తుమందు ఇచ్చి స్పృహలోకి కోల్పోగా కారు నుండి కిందికి తోసేసి వెళ్లిపోయిన విషయం విధితమే. నిందితుడు మొబైల్‌లో ఉన్న యూపీఐ పాస్వర్డ్ తెలుసుకొని అకౌంట్ నుండి రూ.60 వేలు నగదు కిడ్నాపర్లు దొంగలించారు. ఆటోనగర్ లో నివాసముంటున్న అఖిల్ ఈస్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. ఈస్ట్ ఏ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కిడ్నాప్ చేసిన నలుగురు నిందితులను గుర్తించిన ఈస్ట్ పోలీసులు వారిని గురువారం అరెస్టు చేసి రిమైండర్ పంపారు. అన్నమయ్య జిల్లా కలిచర్ల మండలంకు చెందిన బోడెం దేవేంద్ర కుమార్, తిరుపతి జీవకోనకు చెందిన మద్దెల యోగేష్ ఏ నాని, తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలంకు చెందిన నెల్లుట్ల గురు ప్రకాష్, తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిక మండలంకు చెందిన పొదురు చరణ్‌లు ఈ కేసులో ముద్దాయిలు గుర్తించి గురువారం చింతల చేను రైల్వే గేట్ వద్ద అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి కారు తోపాటు నగదు ట్రాన్సక్షన్స్ జరిపిన రెండు ఫోన్లు, రూ.24 వేల నగదు స్వాధీనం. ముద్దాయిలను కోర్టు ముందు ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించినట్లు ఈస్ట్ సీఐ శ్రీనివాసులు మీడియాకు తెలిపారు.

## కందుకూరు ఏరియా వైద్యశాల స్థాయిని పెంచాలి

### - ముఖ్యమంత్రిని కలిసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గురువారం సచివాలయంలో కలిశారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాల స్థాయిని పెంచేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 2003లో చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి హోదాలో 100 పడకల వైద్యశాలగా మార్చిన సంగతిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. మూడు నియోజకవర్గాలకు చెందిన రోగులు ఏరియా వైద్యశాలకు వస్తున్నారని, పెరిగిన జనాభా దృష్ట్యా... ఆసుపత్రి స్థాయిని పెంచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఇంటూరి తెలియజేశారు. పడకల సంఖ్యను 300కు పెంచాలని కోరారు. అలాగే పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న కందుకూరు ప్రాంతానికి, ప్రస్తుతం వైద్యశాలలో సదుపాయాలు సరిపోవటం లేదని, పడకలతో పాటు ఇతర సౌకర్యాలు కూడా కల్పించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి అందించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. ఏరియా వైద్యశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, త్వరలోనే ఆసుపత్రి స్థాయిని పెంచేలా సహకారం అందిస్తానని ఎమ్మెల్యేకు తెలిపారు.

## శివాజీని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

### - డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు



**కందుకూరు, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** చత్రపతి శివాజీ మహారాజ్‌ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆర్ఎస్ఎస్ ఖండ సంఘచాలక్, హరణి ప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కందుకూరు బజరంగి సర్కిల్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు మాట్లాడుతూ మొగలల నుండి భారతీయులను కాపాడి, హిందూ సామ్రాజ్యాన్ని ఏర్పరచిన మహాధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వారికి నివాళులర్పించడం ఎంతో సంతోషమని అన్నారు. శివాజీ ధీరత్వాన్ని, దేశం కోసం చేసిన ఆయన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని మల్లికార్జున రావు అన్నారు. కార్యక్రమంలో కందుకూరి బిజెపి ఇన్చార్జి ఘట్టమనేని హరిబాబు, మంచిరాజు మురళీమోహన్, ఇప్పగుంట మాధవరావు, కళ్యాణ్ మిత్రబృందం, చక్కా వెంకట కేశవరావు, ఇస్కాల మధు, నారాయణం రాధాకృష్ణమాచార్యులు, గుర్రం చిన్న అల్లూరయ్య, రవ్వా శ్రీనివాసులు, బిజెపి నాయకులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఓ వరం

### -మాజీ మండలాధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి



**రామకుప్పం, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూత్రానికి అనుగుణంగా కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడానికి ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు ఓ వరం లాంటిదని రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన రామకుప్పం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక తెదేపా ముఖ్య నేతలతో కలిసి ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అనేకమంది అనారోగ్య బారిన పడిన మరియు ఆపదలో ఉన్న వారికి సహాయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ వినతి మేరకు కోట్లాది రూపాయలను సహాయంగా అందించి కుప్పం ప్రజల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారన్నారు. బందార్లపల్లి పంచాయతీ మరియు రామకుప్పం మండల కేంద్రంలో ఒకరికి కలిపి మొత్తం నలుగురికి 4,80,000 రూపాయలను చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ లు సీతాపతి, ముని రెడ్డి, పంచాయతీ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, నియోజకవర్గ మైనార్టీ మరియు యువత ప్రధాన కార్యదర్శులు సలాం సబ్, అవినాష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అల్లి శ్రీను,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు హరీష్, ముఖ్య నేతలు ఆనందప్ప, మురళి, మురళీమోహన్, బాలు ,సుబ్రీ, ఆదిల్, చాంద్ బాషా, చలం,నిసార్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న మాతృభాషా పరిరక్షణ సదస్సు



**పలమనేరు, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీ శనివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో మాతృభాషా పరిరక్షణ సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పి.తులసినాథం నాయుడు,పుష్ప తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్, ఢిల్లీకి చెందిన ప్రముఖ రచయిత సంక్రాంత్ సాను పాల్గొంటున్నారు. ఉదయం 10 గంటలకు పిల్లలు ప్రదర్శించే భువన విజయం నాటకంతో కార్యక్రమంప్రారంభమవుతుందన్నారు. భాషాభిమానులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వైభవంగా సివిఆర్ఎం విద్యానికేతన్ విద్యాసంస్థల వార్షికోత్సవం




**వి.కోట, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** స్థానిక సివిఆర్ఎం కళాశాల ప్రాంగణంలో గురువారం సివిఆర్ఎం, విద్యానికేతన్ విద్యా సంస్థలు సంయుక్తంగా వార్షిక దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల యాజమాన్యం, కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు సందేశాలు అందించారు. కళాశాల ప్రధానోపాధ్యాయులు యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ... విలువలతో కూడిన విద్యను విద్యార్థికి అందించినప్పుడు మాత్రమే విద్యార్థికి న్యాయం చేసిన వాళ్ళం అవుతామన్నారు. అదే విధంగా క్రమశిక్షణతో విద్య నేర్చుకున్న విద్యార్థి ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. యాజమాన్యం దామోదర్ రెడ్డి, గణేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులు తమ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. మనం ఎదుగుతుంటే నిరుత్సాహ పరిచే వారు చాలా మంది ఉంటారని, వారి మాటలను లెక్క చేయకూడదని, మన లక్ష్యం పై గురిపెట్టి గమ్యం చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఆధునిక కాలానికి అనుగుణంగా సాంకేతికంగా తమ ప్రతిభను నవదీకరించుకోవాలని సూచించారు. ఆటల పోటీలలో, సాంస్కృతిక పోటీలలో గెలుపొందిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు తమ నృత్య ప్రతిభను కనబరిచి అందరి మన్నలు పొందినారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శోభాయాత్ర



**పలమనేరు,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శోభాయాత్ర లయన్స్ క్లబ్ వద్దనుండి వైభవంగా యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్రకు ముఖ్య అతిథులుగా విశ్వహిందూ పరిషత్ డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్, సత్య ప్రకాష్, ఆంజనేయులు, ప్రవీణ్, చెంచు రెడ్డి, కృష్ణమూర్తి రెడ్డి, జస్వంత్,ప్రమోద్, రవీంద్రారెడ్డి, రవి, జై సింగ్, భరత్, తదితరులతో పాటు హిందూ చైతన్య వేదిక కన్వీనర్ మురుగేష్, గంగమ్మ గుడి చైర్మన్ డాక్టర్ మురుగేష్ వీరందరూ పాల్గొన్నారు. పురవీధులైన రంగ మహల్ క్రాస్, లింగాయత్ వీధి, బజారు వీధి, రామలక్ష్మణ సర్కిల్, రంగాపురం రోడ్డు, ఎం.బి.టీ రోడ్డు, జవిలి వీధి, బసవన్న కట్ట వీధి లలో చత్రపతి శివాజీ శోభాయాత్ర సాగింది. హిందూ బంధువులందరూ తమ ఇంటి ముందు ముగ్గులు వేసి కర్పూర హారతి ఇచ్చి స్వాగతించారు. హిందూ సామ్రాజ్య నిర్మాత, హిందూ ధర్మ రక్షకుడు తన యావత్ జీవితాన్ని హిందూ ధర్మ పరిరక్షణ కొరకు సమర్పించిన యోధుడు వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. అనంతరం పెట్రోల్ బంక్ వద్ద ముస్లిం మైనార్టీ వారు హిందువులకు పండ్లు, బిస్కెట్లు వాటర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ డాక్టర్ జనార్దన్, రమేష్, యువరాజు, నాగేంద్ర, సంతోష్, సురేష్, సాయి భరత్, అరుణ్, రేవంత్,తోపాటు బిజెపి నాయకులు రామన్న, శరవణ, వంశి, మొగిలి ఈశ్వర్, ఉమాపతి, వీరభద్ర గౌడ్, బజరంగ్ దళ్ ప్రణీత్, హిందువులు పాల్గొన్నారు.

## పని ఒత్తిడిని తగ్గించాలని నిరసన

**పుంగనూరు,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పట్టణంలోని ఎంఆర్‌ఓ కార్యాలయం నందు గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో విఆర్‌ఓలు సర్వేయర్లు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర విఆర్‌ఓల అసోసియేషన్, జిల్లా అసోసియేషన్ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మేము తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని, మాకు పని భారాన్ని తగ్గించాలని వారు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని వి ఆర్‌ఓలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీయు జిల్లా కార్యాలయం ప్రారంభించిన కత్తి నరసింహా రెడ్డి



**మదనపల్లె,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మదనపల్లెలో టీవీ రెడ్డి ఎస్టీయు డివిజనల్ కార్యాలయంలో ఎస్టీయు జిల్లా కార్యాలయాన్ని మాజీ శాసన మండలి సభ్యులు, ఆల్ ఇండియా సెకండరీ టీచర్స్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి నరసింహ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో ఎస్టీయు నాయకుల త్యాగ ఫలితంగా ఈ భవనం నిర్మించబడిందని, ఉపాధ్యాయులకు నిత్యం యస్.టి.యు. సేవలు ఈ భవనం నుండి అందించిన పుడే మునుపటి ఎస్టీయు నాయకుల కష్టానికి సార్థకత లభిస్తుందని అన్నారు. ఈ భావన నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించి అసువులు బాసిన కీర్తి శేషులు కామ్రేడ్ టీవీ రెడ్డి పేరుమీద టీవీ రెడ్డి ఎస్టీయు భవన్‌గా నామ కరణం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సు లైన శివారెడ్డి, మధుసూదన్ లను వారి స్థానాలలో కూర్చో పెడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిధులైన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ మాట్లాడుతూ పిఆర్‌సి కమిటీ ఏర్పాటు, ఐ.ఆర్.మంజూరు, బకాయిల చెల్లింపులు, సిపిఎస్ రద్దు తదితర ఉపాధ్యాయ, ఉద్యోగ న్యాయపరమైన డిమాండ్లను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక పరమైన డిఏ బకాయిలు, మెడికల్ రీయంబర్స్మెంట్, సంపాదిత సెలవుల బకాయిలు, పెండింగ్‌లో ఉన్న ఏ.పీ.జి.ఎల్.ఐ, పిఎఫ్ లోన్స్ అలాగే పదవి విరమణ చేసిన వారి ఫైనల్ పేమెంట్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కడియాల మురళి, రాష్ట్ర కార్యదర్శి మోహన్, ఎస్టీయు నాయకులు నాయకులు ఢిల్లీ ప్రసాద్, గిరిధర్ నాయక్, రాజారెడ్డి, నరసింహులు, అయూబ్, శ్రీనాథ్, లింగ మూర్తి, అశోక్ బ్రహ్మానందం, రమాదేవి, కుసుమ, అంజలి, మోహన్ కుమారి, వహీదా, తులసి దాస్, సాంబశివ, రామమూర్తి నాయక్, ఆంజనేయులు, ఎల్లారెడ్డి, ప్రభాకర్, శేఖర్ రెడ్డి, ప్రమోద్, రెడ్డప్పరెడ్డి, గోపాల్, శ్రీనివాసులు రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటశివ, మోహన్, నాగ మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థులు ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలి

**- ఆదిత్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి సూచన**

**- కళాశాలలో ఎంట్రెప్రెన్యూర్షిప్ అవేర్నెస్ క్యాంపు వర్క్ షాప్**



**మదనపల్లె, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల ఎంట్రెప్రెన్యూర్షిప్ అవేర్నెస్ క్యాంపు వర్క్ షాప్ నిర్వహించారు. సీఎస్ఈ(ఎఐ) విభాగం మరియు,ఈడి సెల్ ఆధ్వర్యంలో ఈ వర్క్ షాప్ నిర్వహించబడింది. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో బీటెక్ విద్యార్థులు ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలని కాలేజీలో ఇన్నోవేషన్ అండ్ రీసెర్చికి ప్రాధాన్యత తెస్తున్నామని ఈడి సెల్, సీఎస్ఈ (ఎఐ) విభాగం స్టార్ టాప్ కల్చర్‌ని ప్రోత్సహిస్తున్నాయని వివరించారు. విద్యార్థులు ప్రాక్టికల్ నాలెడ్జ్, ప్రాజెక్టులు రియల్ టైం ప్రాబ్లం సాల్వ్ కొరకు దృష్టి పెట్టాలని సూచించారు. ఎంఎస్ఎంఈ, ఇండస్ట్రీ ఎక్స్పర్ట్స్‌తో అనుబంధం కలిగి ఉండడం వల్ల విద్యార్థులకు అవకాశాలు పెరుగుతాయని వివరించారు. గౌరవ అతిథి కె.వి.ఎస్ కళ్యాణ్ కుమార్ స్టార్టప్ల ప్రాముఖ్యతను భారతదేశంలో ఎంఎస్ఎంఈల పాత్రను వివరించారు. ఎంట్రప్రెన్యూర్షిప్ అవకాశాలు, సవాళ్లు, ప్రభుత్వ పథకాల గురించి విద్యార్థులు సొంత వ్యాపారం ప్రారంభించడానికి అవసరమైన నైపుణ్యాలను వివరించారు. మార్కెట్ రీసెర్చ్, ఫైనాన్షియల్ ప్లానింగ్, ఎంఎస్ఎంఈల నుండి స్టార్టర్లకు లభించే గ్రాంట్లు మరియు ట్యాక్స్ బెనిఫిట్ వివరాలు తెలియజేశారు. అరుణ్ సింగ్ (ఇంకుబేషన్ మేనేజర్, క్యాంబియర్ ఇంక్యుబేటర్, బెంగుళూరు) ఇంక్యుబేషన్ సెంటర్ల పాత్ర మరియు స్టార్టర్లకు అవి అందించే సహాయం వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాయుడు పెయ్యాల మాట్లాడుతూ మమ్మీ ఎంట్రెప్రేనేర్షిప్ అవేర్నెస్ ప్రోగ్రాం విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని వివరించారు. కార్యక్రమంలో సీఎస్ఈ, సీఎస్ఈ (ఎఐ), ఈసీఈ, సివిల్ విభాగాల నుండి విద్యార్థులు ఈ ఇంట్రాక్టివ్ సెషన్స్ నందు చురుగ్గా పాల్గొన్నారు.

## బి.టి.కళాశాలలో డ్రాఫ్ట్ నేషనల్ యూత్ పాలసీపై వర్క్ షాప్




**మదనపల్లె, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పట్టణంలోని బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా యువజన శాఖ ఆధ్వర్యంలో గురువారం డ్రాఫ్ట్ నేషనల్ యూత్ పాలసీ-2025పై వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల, శ్రీనివాస డిగ్రీ కళాశాల, మిట్స్, జె.ఎన్.టియు ఇంజనీరింగ్ కళాశాలల నుండి విచ్చేసిన విద్యార్థులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్స్ ద్వారా జాతీయ యువజన పాలసీపై తమ సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమానికి జిల్లా యువజన శాఖ మేనేజర్ (స్టెప్) వి.వి.సుబ్బరాయుడు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో 140 కోట్ల జనాభా ఉండగా అందులో దామాషా ప్రకారం ప్రపంచం దేశాల్లోనే అన్నింటికన్నా అత్యధికంగా 56 కోట్ల మంది యువత భారతదేశంలో ఉన్నారని, ఈ యువత కోసం కేంద్ర యువజన సర్వీసుల శాఖ అలాగే రాష్ట్ర యువజన శాఖ వాళ్లు (స్టెప్) వాళ్లు రూపొందించిన డ్రాఫ్ట్ నేషనల్ పాలసీ 2005పై ఈ ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించి యువత సూచించిన సలహాలు సూచనలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు పంపిస్తున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇండియన్ బ్యాంక్ రిటైర్డ్ జోనల్ మేనేజర్ డాక్టర్ బి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో తక్షణ ఉపాధి కోరుకునేవాళ్లకు, అంకుర సంస్థలు ప్రారంభించి ఎంటర్ప్రెన్యూర్లుగా ఎదగాలనుకునేవాళ్లకు, పరిశోధనవైపు వెళ్లేవాళ్లకు ప్రత్యేకమైన అవకాశాలను కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో బి.టి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మలిగి రాఘవరెడ్డి, అధ్యాపకుడు డాక్టర్ శ్రీనివాస్ దేరంగుల, యూత్ ఆఫీసర్ ఎన్.వై.కె ప్రదీప్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ చంద్రశేఖర్, స్టెప్ సిబ్బంది వి.వి.నారాయణ, అబ్బాస్ వల్లి, టి.నాగయ్య, పల్గుణ కుమార్ పెద్దఎత్తున విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో ప్రజెంటేషన్ ఇచ్చిన యువకులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.

## బాల్య వివాహాల నష్టాల పై అవగాహన పెంచుకోవాలి




**కడప, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య సమస్యలు, చట్ట పరమైన అహక్కు లు.. తదితర అంశాలపై ప్రతి ఒక్కరూ అవగా హన పెంచుకో వాలని ఐసిడిఎస్ పీడి పి. రమా దేవి పేర్కొన్నారు.గురువారం కడప కలెక్టరేట్ ప్రాంగ ణంలో.. మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారత శాఖ ఆధ్వ ర్యంలో బాల్య వివా హాల వలన కలిగే నష్టాలు, ఆరోగ్య పర, కుటుం బపర, చట్టపరమైన సమస్యల పరిష్కారాలపై అవగాహన ర్యాలీని రమాదేవి ప్రచార రథయాత్ర వాహనాన్ని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహరిత భారత్” వంద రోజుల కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు, ఆరోగ్యపర, కుటుంబపర, చట్ట పరమైన సమస్యల పరిష్కారాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంపొం దిం చుకోవా ల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ కోఆర్డినేటర్ శోభారాణి, సూపర్వైజర్స్ రెడ్స్ స్వచ్ఛంద సంస్థ కడప, జిల్లా బాలల పరి రక్షణ అధికారి బి.ఆర్ సుభాష్ యాదవ్, సిబ్బంది, వన్ షాప్ సెంటర్ సిబ్బంది, డివిఆర్టి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి హత్య ఘటన అత్యంత బాధాకరం

**- రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: ఎంపీ మిథున్ రెడ్డి**



**మదనపల్లె, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మాదక ద్రవ్యాలను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని వైసీపీ నేత, రాజంపేట పార్లమెంట్ సభ్యులు ఎంపి మిథున్ రెడ్డి ఆరోపించారు. గురువారం మదనపల్లె మండలంలో ఓ ప్రైవేటు కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ఎంపీ విచ్చేశారు. చిన్నారి కుటుంబాన్ని పరామర్శించాలనుకుని అక్కడ వారు లేరని తెలియడంతో కన్వెన్షన్ హాల్ వద్దే వైసీపి నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఏడేళ్ల చిన్నారిపై ఓ అగంతకుడు అత్యాచారం చేసి, ఆపై దారుణంగా హత్య చేయడం తెలుసుకొని కడుపు తరుక్కుపోయి రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేసి బాధితులకు అండగా నిలిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. మాదకద్రవ్యాలకు అండగా నిలుస్తున్న వారిపై కేసులు పెట్టాలని, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలను విచ్చలవిడిగా విక్రయిస్తున్న వారిని కట్టడి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. చిన్నారిని కోల్పోయిన కుటుంబాన్ని ఒక్క మంత్రి కానీ, ఎమ్మెల్యే కానీ పరామర్శించి ఆదుకోలేదు కానీ కేవలం ఫోన్లకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.వైసీపి తరఫున నిసార్ అహ్మద్,డాక్టర్ తిప్పారెడ్డిలు బాధిత కుటుంబాన్ని సందర్శించి ఆర్థిక సాయం చేసి ఆదుకుంటారన్నారు. వైసీపి, బిఎస్పీ, కమ్యూనిస్టు పార్టీ నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి గంజాయి, అక్రమ మద్యం నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి, ఏపీ ఎండీసీ మాజీ చైర్ పర్సన్ షమీమ్ అస్లాం, వైస్ చైర్మన్ జింకా వెంకటాచలపతి, జడ్పిటిసి ఉదయ్ కుమార్, రాష్ట్ర మేధావుల ఫోరం వైఎస్ఆర్సిపి కార్యదర్శి వి.ఎస్.రెడ్డి, వైసిపి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఏ కరీముల్లా, వైసిపి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి,నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు పోతుబోలు నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ సంస్థాగత కమిటీల డిజిటలైజేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి

**- ఎంపి మిథున్ రెడ్డి సమీక్ష**



**మదనపల్లె, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వైఎస్సార్ సిపి గ్రామ, మండల, మున్సిపల్ వార్డు సంస్థాగత కమిటీల డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి. మిథున్ రెడ్డి సూచించారు. గురువారం పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం యరాతివారిపల్లిలో మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల సమన్వయకర్తలు, కమిటీల మండల, గ్రామస్థాయి పరిశీలకులతో కమిటీల ఏర్పాటు, డిజిటలైజేషన్ కార్యక్రమాలపై రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి. మిథున్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమరనాథరెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి, నిస్సార్ అహమ్మద్, చింతల రామచంద్రారెడ్డి, తిప్పారెడ్డి, హరీష్ రెడ్డి, ఇక్బాల్ అహమ్మద్, శ్రీనాథ్ రెడ్డి, అనీషా రెడ్డి, మనుజా రెడ్డి, జింకా చలపతి హాజరైనారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి. మిథున్ రెడ్డి మాట్లాడారు. రాజంపేట పార్లమెంటు నియోజకవర్గంలో సుమారు 2 నెలల పాటు రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి కమిటీలను రూపొందించిన సమన్వయకర్తలు, పరిశీలకులకు అభినందనలు తెలిపారు. రూపొందించిన కమిటీల ప్రక్రియ డిజిటలైజేషన్ చేయాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆర్గనైజింగ్ సెక్రటరీల సేవలను డిజిటలైజేషన్ కోసం ఉపయోగించు కోవాలన్నారు. ఈ నెలాఖరులోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మదనపల్లె నియోజకవర్గమలో జరిగిన రచ్చబండ కార్యక్రమాలు, సంస్థాగత నిర్మాణంపై వివరాలు వెల్లడించారు. మదనపల్లె నియోజకవర్గంలో డిజిటలైజేషన్ ప్రక్రియ 50 శాతం పూర్తి అయిందని వివరించారు. కార్యక్రమంలో అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకరలు పాల్గొన్నారు.

## మార్చి 1న భూతపురి 89వ జయంతి



**కడప , ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మహాకవి’ ‘శతావ ధాని’ డా.భూతపురి సుబ్రహ్మణ్య శర్మ మెమోరియల్ ట్రస్ట్, అల్లసాని పెద్దన సాహిత్యపీఠం ఆధ్వర్యంలో మార్చి 1 న భూతపురి 89వ జయంతి మహోత్సవాన్ని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నిర్వహి స్తున్నట్లు ట్రస్టు అధ్యక్షులు డా. భూతపురి శివరామ సురేంద్ర శర్మ, కార్యదర్శి డా భూతపురి గోష్ఠ కృష్ణ శాస్త్రి లు తెలిపారు. డా.భూత పురి సుబ్రహ్మణ్యశర్మ బహుముఖ ప్రతిభాశాలి అని, కవిగా, అవధానిగా, జ్యోతిష్య వాస్తు శాస్త్రజ్ఞులుగా రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలలో పేరు ప్రతిష్ఠలు సంపాదించుకున్నారన్నారు.1938 ఫిబ్రవరి 14 న కడప జిల్లాలోని తప్పెట్ల కొత్తపల్లెలో సుబ్రహ్మణ్యం శర్మ జన్మించారని తెలిపారు. అయి దు దశాబ్దాలపాటు సాహితీసేవ చేసి పరమార్థశ్రీ, శ్రీమదాంధ్రాభ్యుదయం, శ్రీకృష్ణభారతం, శ్రీకృష్ణ రక్షణమ్, భూతపురి రామాయణం వంటి అనేక మహాకావ్యాలు రచిం చారన్నారు. 2 శతావధానాలు, సుమారు 160 అష్టావధానాలు చేసి అవధాన రంగంలోనూ తనదైన ప్రత్యేకతను చాటు కున్నారన్నారు. ఆయన సాహి తీసేవను గుర్తించి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించిందన్నారు.



# అన్నమయ్య జిల్లా

## జే.ఈ.ఈ మెయిన్స్‌లో రాష్ట్రస్థాయిలో మెరిసిన వి.ఎస్.ఎన్ సిద్ధార్థ పూర్వ విద్యార్థులు



**పీలేరు,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జేఈఈ మెయిన్స్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి మెరిసిన వి.ఎస్.ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థలు పూర్వ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది హైస్కూల్ దశలోనే వేయబడుతుందనే విషయాన్ని ఈ ఫలితాలు స్పష్టంగా నిరూపిస్తున్నాయి.దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జే.ఈ.ఈ మెయిన్స్ పోటీ పరీక్షలో ఈ సంవత్సరం వి.ఎస్.ఎన్ సిద్ధార్థ పాఠశాల పూర్వ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించారు. శెట్టిపల్లి అన్విత రెడ్డి 99.915 శాతం మార్కులు సాధించి అందరి ప్రశంసలను అందుకుంది. ఆమె సాధించిన ఈ ప్రతిభ విద్యాసంస్థకు గర్వకారణంగా నిలిచింది.అన్విత రెడ్డి మాత్రమే కాకుండా, మరో పది మంది పూర్వ విద్యార్థులు కూడా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. హైస్కూల్ విద్యను వి.ఎస్.ఎన్ సిద్ధార్థ పాఠశాలలో అభ్యసించిన ఈ విద్యార్థులు, అనంతరం రాష్ట్రంలోని వివిధ ప్రముఖ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ విద్యను కొనసాగిస్తూ జే.ఈ.ఈ మెయిన్స్ వంటి కఠినమైన పరీక్షలో విజయాన్ని సాధించడం విశేషం.విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, జ్ఞానానికి హైస్కూల్ దశ అత్యంత కీలకమైంది. ఈ దశలో అందించిన సమగ్ర బోధన, క్రమశిక్షణ, లక్ష్యసాధన దృక్పథం విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతాయి. వి.ఎస్.ఎన్ సిద్ధార్థ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, వ్యక్తిగత శ్రద్ధ, మానసిక ప్రోత్సాహం వంటి అంశాలు ఈ ఫలితాల వెనుక ప్రధాన కారణాలుగా నిలిచాయి.ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత్రి వి.మాధవి నాయుడు మాట్లాడుతూ, “హైస్కూల్ దశలో మా పాఠశాలలో విద్యనభ్యసించి, అనంతరం రాష్ట్రంలోని వివిధ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతూ జే.ఈ.ఈ మెయిన్స్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం ఎంతో ఆనందంగా ఉంది. ఇది మా ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల సహకారం ఫలితం” అని పేర్కొన్నారు.ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారికి హైస్కూల్ స్థాయిలో బోధన అందించిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు జాతీయస్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్షించారు.బి.ఎస్.ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల పూర్వ విద్యార్థులు సాధించిన ఈ విజయాలు, నాణ్యమైన పాఠశాల విద్య ఎంత ముఖ్యమో మరోసారి నిరూపించాయి. క్రమబద్ధమైన శిక్షణ, దృఢసంకల్పం, సరైన మార్గదర్శకత్వం ఉంటే విద్యార్థులు ఏ స్థాయికైనా చేరగలరనే సందేశాన్ని ఈ ఫలితాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

## జవహర్ నవోదయ విద్యాలయలో జిల్లాస్థాయి ప్రేరణ



**మదనపల్లె,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖలోని పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం ఒక అనుభవపూర్వక అభ్యాస కార్యక్రమాన్ని ప్రేరణ పేరుతో ప్రారంభించింది. ఇందులో పాల్గొనే వారందరికి అర్థవంతమైన స్ఫూర్తిదాయకమైన అనుభవాన్ని అందించడం, తద్వారా వారిని నాయకత్వ లక్షణాలతో సాధికారపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. చిత్తూరు జిల్లా స్థాయి ప్రేరణ కార్యక్రమం గురువారం వలసపల్లెలో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 1768 బాలికలు, 1113 బాలురు మొత్తం 2881 మంది విద్యార్థినీ విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో ఒక్కొక్క విద్యాలయం నుంచి ఎన్నికైన ఒక బాలిక, ఒక బాలుడు చొప్పున 136 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వాగత అనంతరం దీప ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్.సురేంద్రన్ పిజిటి ఇంగ్లీష్, యం.లక్ష్మీనారాయణ పిజిటి కంప్యూటర్ సైన్స్, డాక్టర్ బి.చంద్రశేఖర్ రెడ్డి తెలుగు అధ్యాపకులు కార్యక్రమ వివరాలను గురించి తెలియజేశారు. తదుపరి ప్రేరణ కార్యక్రమాన్ని గురించి దృశ్యమానం(వీడియో) ప్రదర్శించారు. హాజరైన 136 మంది విద్యార్థినీ విద్యార్థులువిభిన్న కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల, అధ్యాపకుల, నవోదయ అధ్యాపకుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది.


## ఇన్ఫోసిస్ స్టార్స్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాంలో మిట్స్ విద్యార్థులకు రూ.33 లక్షలు మంజూరు



**మదనపల్లె/ కురబలకోట, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు బి.టెక్ మూడవ సంవత్సరం చదువుతున్న 33 మంది విద్యార్థులకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చొరవతో ప్రతిష్టాత్మకమైన ఇన్ఫోసిస్ ఎస్‌టిఈఏం స్టార్స్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ కింద స్కాలర్ షిప్‌లు లభించాయిని యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ యువరాజ్ స్పష్టం చేశారు. ఇందులో ఎంపికైన ప్రతి విద్యార్థికి రూ.లక్ష ఆర్థిక సహాయం లభించిందని, ఇందులో మొత్తం రూ.33 లక్షలు గ్రాంట్ లభించిందని వెల్లడించారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్ మద్దతు ఇస్తున్న ఇన్ఫోసిస్ వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. స్కాలర్షిప్ లభించిన విద్యార్థులను ఛాన్సులర్ డాక్టర్ యెన్.విజయ భాస్కర్ చౌదరి, ప్రో-ఛాన్సులర్ ద్వారకనాథ్, వైస్ ఛాన్సులర్ డాక్టర్ యువరాజ్, సీనియర్ మేనేజర్ స్టూడెంట్ అఫ్ఫాయిర్స్ సమీనాలు అభినందనలు తెలియజేశారు.

## ప్రతిభ ను వెలికితీయడమే మన్ కీ బాత్ క్విజ్ లక్ష్యం

**- బీజేపీ నేత రామాంజనేయ ప్రసాద్**



**కడప , ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కాలేజీలో ‘మన్ కీ బాత్’ క్విజ్ ప్రోగ్రాంను ప్రారంభిస్తామని బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా మీడియా ఇంచార్జి పి. రామాంజనేయ ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి లు తెలిపారు. కడపలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పా టు చేసిన కార్యక్రమంలో రామాంజనేయ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా రామాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి ప్రతి నెల చివరి ఆదివారం ప్రసారం చేసే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రజలు విస్తృతంగా తిలకిస్తున్నారని తెలి పారు. ఈ నెల 22వ తేదీన బీజేపీ జాతీయ ఎస్సీ మోర్చా అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్యా, బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ లు లాంఛనంగా ఈ క్విజ్ కార్యక్ర మాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ఆలోచన శక్తి, నైపుణ్యాలు, టెక్నాలజీపై అవగాహనను గుర్తించి ప్రోత్స హించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎస్సీ మో ర్చా ఆధ్వర్యంలో ప్రతి కాలేజీలో క్విజ్ నిర్వహించి, అందులో ఎంపి కైన విద్యార్థులను దేశంలోని ప్రముఖ యూనివర్సిటీలకు తీసుకెళ్లి అక్కడి విద్యార్థులతో ఆలోచనా విధానాల పరస్పర మార్పిడి జరిపిస్తామని చెప్పారు.అలాగే ఎంపికైన విద్యార్థులకు పార్లమెంట్ సందర్శన అవకాశం కల్పించి, దేశ భవిష్యత్తుకు టెక్నాలజీని, నిబం ధనలు ఎలా అన్వయించుకోవాలో అవగాహన కల్పిస్తామని తెలి పారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు డా. వెంకటరమణ, రాష్ట్ర అధికార ప్రతినిధి అనంత కేశవ, కన్వీనర్ మారే హరీష్, కో-కన్వీనర్ పాయ సం వేణు, మన్ కీ బాత్ కన్వీనర్ వరం ప్రవీణ్ కుమార్ రాందాస్, లోకేష్, ఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు కలెక్టర్ ఆనంద్ ఆదేశం



**అనంతపురం ఫిబ్రవరి 19 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు మార్చి 31లోపు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులను కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. అభివృద్ధి పనులపై కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, సమగ్ర శిక్ష, మైనర్ ఇరిగేషన్, తదితర ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. రోడ్లు, బ్రిడ్జిలు, విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాల నిర్మాణ పనులు మార్చి నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి సంబంధించి స్థల సమస్యలను పరిష్కరించాలన్నారు. మార్చిలోపు ఎన్‌హెచ్ఎం (నేషనల్ హెల్త్ మిషన్) స్కీమ్ పనులు పూర్తి చేయకపోతే నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. ఎంపీల్యాడ్స్ నిధుల కింద మంజూరైన పనులు చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌కు సంబంధించి 342 పూర్తయ్యే దశలో ఉండగా, 42 పనులు ప్రారంభించాల్సి ఉందన్నారు. పీఎంశ్రీ, పీఎంఅజయ్, ఆర్థిక సంఘం, ఎంపీ ల్యాడ్స్, సాస్కి, జలజీవన మిషన్, తదితర పథకాలకు సంబంధించిన పనులు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ మురళీకృష్ణ, సీపీఓ అశోక్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, పీఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, హెచ్ఎల్‌సీ ఎస్ఈ సుధాకర్‌రావు, ఇతర అధికారులు పాల్గొనారు.

# రాష్ట్ర స్థాయి ప్రాజెక్ట్ డైరెక్టర్స్ సమావేశం -- మెప్మా కార్యకలాపాలపై సమీక్ష




**తాడేపల్లి, ఫిబ్రవరి 19 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మెప్మా ప్రధాన కార్యాలయం తాడేపల్లిలోని మెప్మా హెడ్ ఆఫీస్‌లో రాష్ట్ర స్థాయి ప్రాజెక్ట్ డైరెక్టర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మిషన్ డైరెక్టర్ శ్రీమతి వాకాటి కరుణ, ఐ.ఏ.ఎస్. అధ్యక్షత వహించారు. సమావేశంలో మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ, మరియు మెప్మా యొక్క ప్రధాన దృష్టి ప్రాంతాలుగా కొనసాగుతాయని పేర్కొన్నారు. మొబైల్ బుక్ కీపింగ్ మరియు త్వరలో ప్రారంభం కానున్న "మన డబ్బులు -- మన లెక్కలు" కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యులందరికీ పారదర్శక ఆర్థిక లావాదేవీల ట్రాకింగ్, ఖచ్చితమైన మరియు తాజా సమాచారం అందుతుందని వివరించారు. మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ లు మరియు ఫెడరేషన్లలో కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ అవసరమని పునరుద్ఘాటించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి అన్ని రుణాలు వీజూ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ ద్వారా మాత్రమే ఇవ్వబడతాయని, డిజిటల్ రీపేమెంట్స్ కూడా ప్రవేశపెట్టబడతాయని తెలిపారు. సమావేశాలు క్రమం తప్పకుండా జరగాలని, వాటిని ఫేషియల్ అటెండెన్స్ మరియు జియో-ఫెన్సింగ్ ద్వారా పర్యవేక్షించాలని, ాణలు వ్యక్తిగతంగా పాల్గొని ా్రం చురుకైన భాగస్వామ్యాన్ని నిర్ధారించాలని ఆదేశించారు. 2026 మార్చి 31లోపు సభ్యుల నమోదు ప్రక్రియను డూప్లికేషన్ లేకుండా పూర్తి చేయాలని, ఏకీకృత డేటాబేస్‌ను నిర్వహించాలని, ఆడిట్లు, పొదుపులు, రుణాల అప్‌డేట్స్ సమయానికి పూర్తి చేయాలని ాణలకు సూచించారు. మహిళలకు సృష్టిస్తున్న జీవనోపాధి అవకాశాలను ఆమె అభినందించారు. పట్టణ వ్యాపారారంభ కార్యక్రమాలను మరింత బలోపేతం చేసే విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అడిషనల్ మిషన్ డైరెక్టర్ మరియు ావీవీలు జిల్లా వారీగా బ్యాంక్ లింకేజెస్, స్ట్రీట్ వెండర్స్, ప్రేరణ సఖి, రాపిడో వంటి కీలక జీవనోపాధి కార్యక్రమాల పురోగతిని ప్రదర్శించారు. మహిళా ఆకాశం డేటా ఎంట్రీ, పురోగతి, ఆడిట్లు, ాఖఐ సర్వేలు, రిపోర్టులు, మైక్రో క్రెడిట్ ప్లాన్స్, మరియు దీూ లక్ష్యాలు, వెండింగ్ సర్వేలు, సర్టిఫికేట్ జారీ, కొత్త మార్కెట్ ప్రతిపాదనల స్థితి వంటి అంశాలపై అప్‌డేట్స్ ఇచ్చారు. మాట్లాడుతూ, లోన్ అప్లికేషన్లు, ావీ ాాాాచీఅఎ్త్రఙ ఆమోదాలు వేగవంతం చేయాలని, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలని సూచించారు. లు తమ సిబ్బందితో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి, గుర్తించిన లోపాలపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని ప్రాజెక్ట్ డైరెక్టర్స్, అడిషనల్ మిషన్ డైరెక్టర్, స్టేట్ మిషన్ మేనేజర్లు మరియు హెడ్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ రాష్ట్రానికి అన్యాయం చేస్తుంటే నోరు మెదపలేని వీళ్లను మగాళ్లనాలా. ఇంకేమైనా అనాలా....: APCC చీఫ్ షర్మిల రెడ్డి




**పల్నాడు ఫిబ్రవరి 19 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** పల్నాడు జిల్లాలో గురువారం చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి పరిరక్షణ యాత్ర నిర్వహించారు. పల్నాడు జిల్లాలో వినుకొండ నియోజక వర్గం, వేల్పూరు, నరసరావుపేట నియోజకవర్గం రావిపాడు లో గ్రామ ప్రజలతో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల రెడ్డి తీవ్రమైన విమర్శలు చేశారు.... ఉపాధి పథకంలో ఊపిరి తీస్తుంటే చంద్రబాబు, జగన్, పవన్ నోరు విప్పడం లేదన్నారు. అక్రమ చట్టానికి చంద్రబాబు మద్దతు ఇవ్వడం దుర్మార్గం అన్నారు. ఆశయాల నుంచి పుట్టిన పథకాన్ని చంపుతుంటే జగన్ నోరువిప్పకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్రానికి మోదీ తీరని అన్యాయం చేస్తుంటే సాగిలపడ్డ వీళ్ళను మగవాళ్లు అనాలా ? ఇంకా ఏమైనా అనాలా ? అని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకం ఆశయాల నుంచి పుట్టిన పథకం అనీ ఆనాడు గ్రామాల్లో కరువును, వలసలు గ్రామాల్లోఆకలి చావులు గ్ర తగ్గాయన్నారు. కరువు పనితో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. చేసుకోవడానికి పని ఉండేది అనే భరోసా కల్పించారన్నారు. పేదల కడుపు నింపే ఉపాధిపై బీజేపీ కుట్రలు చేస్తోందన్నారు. పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలని చూస్తున్నారన్నారు. బీజేపీ అధికారంలో వచ్చాక ఉపాధిలో ఊపిరి తీశారనీ మన్రేగా పథకాన్ని కావాలని చంపుతున్నారన్నారు. కొత్త చట్టం తెచ్చి గ్రామాల్లో ఉపాధి లేకుండా చేశారన్నారు. చట్టం అక్రమ చట్టం మన్రేగా కింద గ్రామంలో ఏం పని కావాలో గ్రామ సభలు నిర్ణయించేవనీ 100 రోజులు పని గ్యారంటీ ఉండేదన్నారు. పురుషులకు , మహిళలలు సమాన వేతనం, పని అడిగిన 15 రోజుల్లో పని కల్పించాతన్నారు. ఉపాధి హామీ పథకంలో కాంట్రాక్టర్లకు ఎంట్రీ లేదనీ చట్టంలో అన్ని తొలగించారన్నారు. పనుల నిర్ణయాధికారం గ్రామసభల నుంచి తొలగించారనీ గ్రామాల్లో జరిగే పనులకు ఢిల్లీ నుంచి నిర్ణయిస్తారనీ మన గ్రామంలో రోడ్డు అవసరం ఉంటే అది కేంద్రంలో ఉన్న పెద్దలకు ఎం తెలుస్తుందనీ అన్నారు. చట్టంలో మళ్లీ కాంట్రాక్టర్లను తీసుకొస్తారన్నారు. పనులను కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నారు ఉపాధి హామీ శ్రామికులను కాంట్రాక్టులకు లేబర్ సప్లయ్ చేసే వ్యవస్థగా మారుస్తున్నారు చట్టం రాష్ట్రాలకు పెనుభారం మారనుం దన్నారు. రాష్ట్రాల నెత్తిన 40 శాతం భారం మోపారు .మన్రేగా కింద రాష్ట్రం మీద 10 శాతం మాత్రమే భారం పడేదనీ కేవలం 800 కోట్లు సర్దితే సరిపోయేదనీ, 20 వేల కోట్ల రూపాయల పనులు రాష్ట్రంలో జరిగేవన్నారు. చట్టంలో 40 శాతం నిధులు భరించాలి అంటే 5 వేల కోట్ల భారం పడుతుందనీ రాష్ట్రం ఇప్పటికే 11 లక్షల కోట్ల అప్పుల్లో ఉందనీ, ఏటా ప్రభుత్వం నడవాలి అంటే 1 లక్ష కోట్ల అప్పులు కావాలన్నారు అప్పుల కుప్ప ఆంధ్రప్రదేశ్ లో ఉపాధికి 5 వేల కోట్లు ఇస్తారా ? అని ప్రశ్నించారు. భారం పడే చట్టంపై టీడీపీ ఎందుకు మద్దతు ఇచ్చిందనీ, సైతం ఉపాధి చట్టంపై పోరాటాలు చేయడం లేదన్నారు. చట్టంతో మోదీ అన్యాయం చేస్తుంటే జగన్ ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. ఈ రాష్ట్రంలో మోదీ తీసుకొనే ఏ నిర్ణయమైనా బాబు , జగన్ , పవన్ నోరు మెదపట్లేదని రాష్ట్రానికి భారం పడే నిర్ణయాలను ఎందుకు వ్యతిరేకించట్లేదు అన్నారు. వీళ్ళకు రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదనీ, రాజధాని లేదు. పోలవరం ప్రాజెక్ట్ అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రానికి మోడీ అన్యాయం చేస్తుంటే నోరు విప్పలేని వీళ్ళను మొగవాళ్ళు అనాలా లేదా ఇంకేమైనా అనాలా రాష్ట్ర అభివృద్ధి జరగాలి అంటే మళ్లీ కాంగ్రెస్ అధికారంలో రావాలనీ ఆనాటి పాలన కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సిల్వర్ జూబ్లీ ఉగాది ఆహ్వాన నాటికల పోటీలు

## మార్చి 19, 20, 21 తేదీల్లో ప్రదర్శనలు



**రావులపాలెం ఫిబ్రవరి 19 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** తెలుగు నాటికలకు పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో ఉగాదికి కాస్మోపాలిటన్ రిక్రియేషన్ క్లబ్ (సీఆర్‌సీ) కాటన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో 25 ఏళ్లుగా నాటికల పోటీలను నిర్వహిస్తూ సిల్వర్ జూబ్లీకి దూసుకువెళ్తున్నారు. స్థానిక సీఆర్‌సీ ఓల్డేజ్ హోమ్ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కళాపరిషత్ కన్వీనర్ గొలుగూరి వెంకటరెడ్డి, సీఆర్‌సీ అధ్యక్షుడు తాడి నాగమోహన్‌రెడ్డి, కార్యదర్శి నల్లమిల్లి వీర్రాఘవరెడ్డి, కళాపరిషత్ డైరెక్టర్ కె.సూర్య తెలిపారు. మార్చి 19, 20, 21 తేదీల్లో ఉగాది సందర్భంగా ఈ నాటికలను ప్రదర్శిస్తామన్నారు. తొలిరోజు రెండు నాటికలు గోవాడ క్రియేషన్స్ హైదరాబాదు వారి అమ్మ చెక్కిన బొమ్మ, బీవీకే క్రియేషన్స్ కాకినాడ వారి కన్నీటికి విలువెంత, రెండో రోజు మూడు నాటికలు అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి సహాన, తెలుగు కళా సమితి విశాఖపట్నం వారి చిటికెన వేలు, చైతన్య కళా స్రవంతి విశాఖపట్నం వారి అసత్యం, మూడో రోజు రెండు నాటికలు ఎస్‌వీ రంగారావు కళా స్రవంతి కాకినాడ వారి ఆచమనం, భద్రం ఫౌండేషన్ విశాఖపట్నం వారి దొందూ దొందే నాటికలతో పాటు చివరి రోజు సీఆర్‌సీ వారి ప్రత్యేక ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రతి నాటికకు రూ.25 వేల పారితోషికం, ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత బహుమతులు ఉంటాయన్నారు. అలాగే ప్రథమ బహుమతిగా రూ.లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.75 వేలు, తృతీయ బహుమతిగా రూ.50 వేలు ఇవ్వనున్నామన్నారు. సమావేశంలో సీఆర్‌సీ డైరెక్టర్లు మల్లిడి అంజనీకుమార్‌రెడ్డి, కుడుపూడి శ్రీనివాసరావు, జి.రంగనాయకులు, బి.నాగేశ్వరరావు, పలివెల త్రిమూర్తులు పాల్గొన్నారు.

# మేడారం వలీ ఘటన బాధాకరం : మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం ఫిబ్రవరి 19 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మేడారం జాతరలో కోవా బన్ అమ్ముతున్న వలీ విషయంలో చోటుచేసుకున్న ఘటనలు అత్యంత బాధాకరమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మూడు తరాలుగా ఇదే వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న సామాన్య కుటుంబంపై సోషల్ మీడియా ద్వారా అమానవీయంగా వ్యవహరించడం తీవ్రంగా కలచివేసిందని అన్నారు. వలీ కుటుంబాన్ని పరామర్శించిన ఉర్దూ అకాడమీ చైర్మన్ షబ్లీ , మంత్రి ని విజయవాడ క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారు తయారు చేసిన కోవా బన్‌ను తిని, కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మద్దతు తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరలా ఎప్పటికీ పునరావృతం కాకూడదని, సమాజంలో పరస్పర గౌరవం, మానవత్వం నిలిచేలా అందరూ వ్యవహరించాలని మంత్రి పిలుపునిచ్చారు.

# మచిలీపట్నంలో ఆర్టీసీ విలీనంపై గళమెత్తిన కార్మికులు




**మచిలీపట్నం ఫిబ్రవరి 19 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తరువాత కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని కార్మిక పరిషత్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. విలీనంపై సమగ్ర చర్చ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మచిలీపట్నంలో జరిగిన కృష్ణా రివిజన్ మహాసభ సమావేశం కు కార్మికులు భారీగా తరలివచ్చి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వంలో విలీనం తర్వాత కూడా ముఖ్యమైన సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన తెలిపారు. ముఖ్యంగా పెన్షన్ సౌకర్యం వెంటనే కల్పించాలని గతంలో ఉన్న వైద్య సౌకర్యాలను పునరుద్ధరించాలని, పలు సమస్యల ను పరిష్కరించేందుకు కార్మికులకు భరోసా కలిగించే విధంగా స్పష్టమైన విధానాలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి మైత్రి ఫౌండేషన్ చేయూత




**మచిలీపట్నం ఫిబ్రవరి 19 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలోని పోతేపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న కటికల సుబ్బారావు , అర్జా లక్ష్మీ (జిల్లా కోర్టు ఉద్యోగి) కుటుంబం ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో, మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ కార్యక్రమం చేపట్టి చేయూతనిచ్చారు. గ్యాస్ లీకేజ్ కారణంగా గృహం పూర్తిగా అగ్నికి ఆహుతై తీవ్ర ఆస్తి నష్టం వాటిల్లింది అని ఈ పరిస్థితిలో బాధిత కుటుంబానికి మైత్రి ఫౌండేషన్ సభ్యులు గ్యాస్ స్టవ్, మిక్సీతో పాటు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమం ద్వారా బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం తో పాటు మానసిక ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ కమ్మిలి మధు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా మైత్రి ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా పరిశీలిస్తున్నానని అన్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కేసాని వేణు కుమార్ , ఉపాధ్యక్షులు రిలాక్స్ ప్రసాద్ , గౌరవ అధ్యక్షులు వరప్రసాద్ , సభ్యులు అనిల్ , లక్ష్మణరావు , మాణిక్యాలరావు,పోతేపల్లి గ్రామ పెద్ద కమ్మిలి మధు , తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, జనసేన ఇంచార్జ్ తోట రాజశేఖర్ పాల్గొన్నారు.. తదితరులు పాల్గొన్నారు. మైత్రి ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయం పరిశీలన



**అనంతపురం ఫిబ్రవరి 19 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** నగరంలోని హెచ్చెల్సీ కాలనీలో నిర్మాణంలో ఉన్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలోని మెటీరియల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకెళ్లారు. నిర్మాణ సామగ్రిని ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మొత్తం రూ.40 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు నిర్ధారించారు. పరిశీలించిన వారిలో పార్టీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, నియోజకవర్గ సమన్వయకర్తలు వై. విశ్వేశ్వర రెడ్డి, తలారి రంగయ్య, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.వెంకట్రామి రెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, మేయర్ వసీం సలీం, రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# వెబ్ ల్యాండ్ అడంగల్ నమోదులో మార్పులు



**(రాజమహేంద్రవరం) ఫిబ్రవరి 19 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** రెవెన్యూ రికార్డులలో వెబ్ ల్యాండ్ అడంగల్ మార్పుల అధికారాల బదలాయింపు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్.కృష్ణ నాయక్ తెలిపారు. ఆ ప్రకారం వెబ్ ల్యాండ్ అడంగల్‌లో మార్పులు, చేర్పులు చేయడంతో పాటు మ్యూటేషన్ ప్రక్రియకు సంబంధించిన అధికారాలు కూడా ఇప్పుడు రెవెన్యూ డివిజనల్ అధికారులకు వర్తించనున్నాయఎన్నారు. దీని ద్వారా ప్రజలకు వేగవంతమైన పౌరసేవలు అందించడమే లక్ష్యమన్నారు. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో ఇనాం టు జిరాయితీ కేటగిరీలో 29 దరఖాస్తులు స్వీకరించగా 23 పరిష్కరించినట్లు, అలాగే సర్వే నంబర్ నమోదు కేటగిరీలో 22 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.

# రాష్ట్ర బడ్జెట్ పై సర్వత్రా హర్షం

## దీర్ఘకాలిక ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ రూపకల్పన

## బలహీన వర్గాల ఆకాంక్షాలకు అనుగుణంగా బడ్జెట్ లో కేటాయింపులు.




**మచిలీపట్నం ఫిబ్రవరి 19 ( నేటి మనదేశమ్ ప్రతినిధి) :** రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా, భవిష్యత్ కు భరోసా ఇచ్చేలా బడ్జెట్ ఉందని కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ,ఆంధ్రప్రదేశ్ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. 2026-2027 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ పై మీడియా సమావేశంలో గురుమూర్తి మాట్లాడారు. స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా వేసిన బలమైన అడుగు ఈ బడ్జెట్ అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక రంగం, సాగునీరు, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమ రంగాలను బలోపేతం చేసే విధంగా నిధులు కేటాయించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిన బడ్జెట్ ఇది అని అన్నారు. అదేవిదంగా రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన మూలధన వ్యయానికి రూ.53,91 5 కోట్లు కేటాయించడం అభినందనీ యమన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు రూ.18,224 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో గృహనిర్మాణానికి రూ.6,357 కోట్లు కేటాయించారని తెలిపారు. సంక్షేమానికి మొత్తం రూ.91,527 కోట్లు కేటాయించగా, బీసీల అభివృద్ధికి రూ.51,021 కోట్లు, ఎస్టీలకు రూ.9,190 కోట్లు, మైనార్టీలకు రూ.6,090 కోట్లు, మహిళా--శిశు--వికలాంగుల సంక్షేమానికి రూ.4,582 కోట్లు కేటాయించారని వివరించారు. విద్యా రంగానికి భారీ ప్రాధాన్యం ఇస్తూ పాఠశాల విద్య, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధికి గణనీయ నిధులు కేటాయించారని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు రూ.27,719 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు, వైద్యశాఖకు రూ.19,306 కోట్లు, వ్యవసాయ విద్యుత్ సబ్సిడీకి రూ.11,000 కోట్లు కేటాయించారని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6,600 కోట్లు కేటాయించడం రైతులకు పెద్ద ఊరట కలిగిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం అధిక వడ్డీతో అప్పులు చేయగా, ప్రస్తుత ప్రభుత్వం వడ్డీభారం తగ్గించిందని తెలిపారు. వివిధ విభాగాల్లో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్టు పేర్కొన్నారు. విజన్ 2047 లక్ష్యంగా ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, వ్యవసాయం విద్య వైద్యం రంగాలను బలోపేతం చేసి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే పెట్టుబడులను ఆకర్షించే విధంగా బడ్జెట్ రూపొందించిం దన్నారు. ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపే ప్రగతి సాధక ప్రజా బడ్జెట్ అని వీరంకి వెంకట గురుమూర్తి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్,అధికార ప్రతినిధి కోస్తా మురళి, కార్యానివాహక కార్యదర్శి వసంత కుమారి, చిల్లిముంత ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# శంకర్ డ్రీమ్ ప్రాజెక్టులో ధనుష్?



ఒకప్పుడు శంకర్‌తో సినిమా చేయడానికి వివిధ ఇండస్ట్రీల టాప్ స్టార్లు, అగ్ర నిర్మాతలు లైన్లో ఉండేవారు. మెగాస్టార్ చిరంజీవి అంతటి వాడు.. స్టేజ్ మీద శంకర్‌తో సినిమా చేయాలన్న తన ఆసక్తిని బయటపెట్టుకున్నాడు. అయినా చిరుతో సినిమా చేయడానికి శంకర్‌కు వీలు పడలేదు. తమిళ అగ్ర కథానాయకులతోనే సినిమాలు చేస్తూ పోయాడు శంకర్. కానీ ఇప్పుడు శంకర్‌తో సినిమా చేయాలంటే స్టార్ హీరోలు, నిర్మాతలు భయపడే పరిస్థితి కనిపిస్తోంది. ఐ, రోబో-2లతో అంచనాలను అందుకోలేకపోయిన ఆయన.. ఇండియన్-2, గేమ్ చేంజర్ చిత్రాలతో డిజాస్టర్లు డెలివర్ చేసి తన డిమాండును బాగా తగ్గిపోయింది. ఇప్పుడు శంకరే హీరోలు, నిర్మాతల వెంటపడాల్సిన పరిస్థితి వచ్చింది. 'గేమ్ చేంజర్' తర్వాత కొంచెం గ్యాప్ తీసుకున్న ఆయన.. 'వేల్పారి' అనే బుక్ ఆధారంగా ఒక భారీ చిత్రాన్ని తీయడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు. కొందరు నిర్మాతలను సంప్రదించి నిరాశపడ్డ ఆయన.. బాలీవుడ్‌కు చెందిన పెన్ మూవీస్, అలాగే కోలీవుడ్లో ఆర్ టేక్ స్టూడియోస్ అనే మరో సంస్థతో చర్చలు జరుపుతున్నాడు. మల్టీస్టారర్ అయిన 'వేల్పారి'లో ముఖ్య పాత్రల కోసం విక్రమ్, రణ్వీర్ సింగ్ లాంటి స్టార్లను శంకర్ సంప్రదిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. కాగా ఇప్పుడు ఈ జాబితాలోకి ఇంకో పేరు వచ్చింది. విలక్షణ నటుడు, పాన్ ఇండియా స్థాయిలో ఫాలోయింగ్ ఉన్న ధనుష్‌తో ఓ కీలక పాత్ర కోసం ఒప్పించే ప్రయత్నంలో ఉన్నాడట శంకర్. ఇటీవల ధనుష్ కొత్త సినిమా ఓపెనింగ్‌కు కూడా శంకర్ రావడంతో ఈ ప్రచారం ఊపందుకుంది. ధనుష్ ఏళ్ల తరబడి ఒక ప్రాజెక్టుకు అంకితం అయ్యే రకం కాదు. చకచకా సినిమాలు చేసుకుపోతుంటాడు. కానీ శంకర్‌తో సినిమా అంటే చాలా టైం పడుతుంది. ఏళ్లకు ఏళ్లు సాగుతూ ఉంటుంది. మరి ఈ ఇద్దరికీ ఎలా సింక్ కుదురుతుందో చూడాలి. 'వేల్పారి'లో ధనుష్‌కు ఆఫర్ చేస్తున్నది హీరో పాత్ర కాదు కానీ.. చాలా కీలకమైన క్యారెక్టరే అని సమాచారం. 'వేల్పారి' ఒక తమిళ యోధుడి కథ. 'పొన్నియన్ సెల్వన్' తరహాలోనే ఈ కథకూ పెద్ద హిస్టరీ ఉంది. మరి ఈ కథ అయినా శంకర్ కెరీర్‌ను మళ్లీ పట్టాలెక్కిస్తుందేమో చూడాలి.

## మూవీ మసాలా.. ఎంటర్‌టైన్మెంట్ న్యూస్

# వారణాసికి అన్నీ పక్కా ప్లానింగ్



రాజమౌళి సినిమాలంటే చెప్పిన డేటుకి రావు అని ప్రేక్షకులు ముందే బలంగా ఫిక్సయిపోయి ఉంటారు. ఆయన చివరి చిత్రం 'ఆర్ఆర్ఆర్' రిలీజ్ గురించి కూడా మొదలైనపుడు చాలా ధీమాగా స్టేట్మెంట్ ఇచ్చారు జక్కన్న. 2020 పక్కాగా సినిమా రిలీజవుతుందని ధీమాగా చెప్పారు. తీరా చూస్తే.. కరోనా సహా పలు కారణాల వల్ల ఆ చిత్రం 2022లో కానీ రిలీజ్ కాలేదు. ఆ సినిమా విడుదలప్పుడు ప్రమోషనల్ ఇంటర్వ్యూలో తన మీద వచ్చిన మీమ్స్ చూసి పగలబడి నవ్వాడు రాజమౌళి. 'ఆర్ఆర్ఆర్' కంటే ముందు బాహుబలి, ఈగ చిత్రాలు సైతం అనుకున్న దాని కంటే చాలా ఆలస్యం అయ్యాయి. ఇప్పుడిక వర్తమానంలోకి వస్తే రాజమౌళి కొత్త చిత్రం 'వారణాసి'కి చాలా ముందుగానే రిలీజ్ డేట్ ఖరారు చేశారు. గత ఏడాది టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేసినపుడు 2027 సమ్మర్ రిలీజ్ అని ప్రకటించిన చిత్ర బృందం.. ఇటీవలే ఏప్రిల్ 7 అంటూ డేట్ కూడా ఇచ్చేసింది. కానీ ఆ టైంకి పక్కాగా సినిమా వస్తుందా అనే విషయంలో అనుమానాలతోనే ఉన్నారు ప్రేక్షకులు. కానీ ఈసారి పర్ఫెక్ట్ ప్లానింగ్‌తోనే టీం రంగంలోకి దిగినట్లుంది. సినిమా విడుదలకు 8 నెలల ముందే బ్యాగ్రౌండ్ స్కోర్ పనులు మొదలు కానున్నాయట. తాను ఈ ఏడాది సెప్టెంబరు నుంచే 'వారణాసి'కి బీజీఎం చేయడం మొదలుపెట్టబోతున్నట్లు సంగీత దర్శకుడు కీరవాణి తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆయన ఇంత ముందుగా బీజీఎం పని మొదలుపెడుతున్నారంటే అప్పటికి ఆయన చేతికి ఔట్ పుట్ అంతా వచ్చేస్తుందన్నమాట. భారీగా విజువల్ ఎఫెక్ట్స్, ప్రి ప్రొడక్షన్ వర్క్ ముడిపడ్డ సినిమా 'వారణాసి'. కాబట్టి విడుదలకు చాలా ముందుగానే చిత్రీకరణ పూర్తి కావాలి. ఆ దిశగానే జక్కన్న అండ్ టీం అడుగులు వేస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఈ ఏడాది మధ్యకల్లా షూట్ ఒక కొలిక్కి వచ్చే సంకేతాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం చిత్రీకరణతో పాటే వీఎఫెక్స్ పనులు కూడా సమాంతరంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. అన్నీ ప్లాన్ ప్రకారమే నడుస్తున్నాయి కాబట్టి ఈసారి చెప్పిన రిలీజ్ డేట్‌కు జక్కన్న కట్టుబడితే ఆశ్చర్యం లేదు.

# ఉస్తాద్ బిజినెస్ కెపాసిటీ ఎంత



ఓజి లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వస్తున్న సినిమాగా ఉస్తాద్ భగత్ సింగ్ మీద క్రమంగా హైప్ పెంచే ప్రయత్నాలు మొదలయ్యాయి. మార్చి 26 విడుదల లాకైపోవడంతో చేతిలో ఉన్న ఇరవై ఏడు రోజులకు సరిపడా ప్రమోషన్లకు దర్శకుడు హరీష్ శంకర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. ఈసారి సోషల్ మీడియా అభిమానులను బాగా యాక్టివ్ చేయబోతున్నట్టు సమాచారం. అయితే ఉస్తాద్ కు ఓజి రేంజ్ లో అంచనాలు లేవు. ఎంత పవన్ కళ్యాణ్ మూవీ అయినా ఎగ్జైట్ మెంట్ కలిగేలా పబ్లిసిటీ మెటీరియల్ సిద్ధం చేయాలి. హరిహర వీరమల్లు విషయంలో ఇది నిర్లక్ష్యానికి గురి కావడం వల్లే ఓపెనింగ్స్ తప్ప పెద్దగా చెప్పుకునే వసూళ్లు రాలేదు. ఉస్తాద్ భగత్ సింగ్ కు ఆ టెన్షన్ లేకపోయినా కాంబినేషన్ పరంగా అభిమానుల నమ్మకం పరంగా ఫిఫ్టీ ఫిఫ్టీ అన్నట్టుగా ఉంది. కారణం దర్శకుడు హరీష్ శంకర్ గత చిత్రం మిస్టర్ బచ్చన్ దారుణంగా పోవడమే. కాకపోతే గబ్బర్ సింగ్ ఇచ్చిన వీరాభిమానిగా ఆయన మీద కాన్ఫిడెన్స్ ఫ్యాన్స్ లో ఉంది. ముందైతే ఇది తేరి రీమేక్ కాదని, స్టోరీ పూర్తిగా కొత్తదనే అభిప్రాయం కలిగించేలా టీజర్, ట్రైలర్ కట్ చేయాలి. ఇక వ్యాపారానికి సంబంధించిన వ్యవహారాలు ఊపందుకున్నాయి. మైత్రి సంస్థ థియేటర్స్ నుంచి వంద నుంచి నూటా యాభై కోట్ల మధ్యలో బిజినెస్ ఆశిస్తోందని ట్రేడ్ వర్గాల సమాచారం. ఇంకా ఫైనల్ కాలేదు. సంక్రాంతి తర్వాత బాక్సాఫిస్ పూర్తిగా డ్రై అయిపోవడంతో ఉస్తాద్ భగత్ సింగ్ కు సునామిలా ఓపెనింగ్ వస్తుందని, మౌత్ టాక్ పాజిటివ్ ఉంటే కనక ఓజి స్థాయిలో రెవిన్యూ ఆశించవచ్చని బయ్యర్లు అంచనా వేస్తున్నారు. సరైన కంటెంట్ లేక థియేటర్లకు దూరంగా ఉన్న మాస్ జనాలు పవన్ కోసం ఖచ్చితంగా వస్తారనేది నిర్మాతల ధీమా.

# విష్ణు డబుల్ ధమాకా లేదు



ఒక హీరో సినిమాలు రెండు ఒకే రోజు రిలీజ్ కావడం అన్నది రేర్ ఫీట్. తెలుగులో ఈ రికార్డు నందమూరి బాలకృష్ణ, నానిల పేరు మీద మాత్రమే ఉంది. తొంభైవ దశకంలో నందమూరి బాలకృష్ణ చిత్రాలు 'బంగారు బుల్లోడు', 'నిప్పురవ్వ' ఇలా రిలీజ్ కాగా.. మళ్లీ చాలా ఏళ్లకు నేచురల్ స్టార్ నాని మూవీస్ 'ఎవడే సుబ్రహ్మణ్యం', 'జెండాపై కపిరాజు' ఒకేసారి ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. రెండుసార్లూ ఒక సినిమా బాగా ఆడింది. ఇంకోటి దెబ్బ తింది. ఐతే గత ఏడాది తమిళ హీరో ప్రదీప్ రంగనాథన్ ఈ ఫీట్ రిపీట్ చేసేలా కనిపించాడు. అతడి సినిమాలు డ్యూడ్, ఎల్ఐకే దీపావళి పోటీకి సై అన్నాయి కానీ.. తర్వాత 'డ్యూడ్' మాత్రమే రిలీజైంది. 'ఎల్ఐకే' వెనక్కి వెళ్లిపోయింది. ఐతే తాజాగా టాలీవుడ్ యంగ్ హీరో శ్రీ విష్ణు సినిమాలు విష్ణు విన్యాసం, మృత్యుంజయ్ ఒక్క రోజు వ్యవధిలో రిలీజ్ కానున్నట్లు ఇటీవల అప్‌డేట్స్ వచ్చాయి. ఈ నెల 27న మృత్యుంజయ్, 28న విష్ణువిన్యాసం రిలీజవుతాయని మేకర్స్ ప్రకటించారు. కానీ ఇప్పుడు కథ మారింది. శ్రీ విష్ణు కూడా ప్రదీప్ రంగనాథన్ బాటలో నడిచాడు. ఒక సినిమాను వాయిదా వేయించాడు. ఈ నెల చివరి వారంలో విష్ణు విన్యాసం మాత్రమే విడుదల కానుంది. చెప్పినట్లే ఈ నెల 28న ఈ చిత్రం విడుదల కానుంది. మృత్యుంజయ్ వాయిదా పడనుంది. ఈ విషయాన్ని విష్ణు విన్యాసం ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో విష్ణు ధ్రువీకరించాడు. మృత్యుంజయ్ కొత్త రిలీజ్ డేట్ మేకర్స్ ప్రకటిస్తారని అతను చెప్పాడు. కొన్ని రోజుల ముందు ఈ రెండు చిత్రాలు ఒకే డేటుకు వస్తాయి అన్నపుడు తాను చాలా టెన్షన్ పడ్డట్లు విష్ణు వెల్లడించాడు. ఆ టైంలో ఏం చెయ్యాలో అర్థం కాలేదని.. ఐతే ఇండస్ట్రీలో చాలామంది నిర్మాతలు, హీరోలు ఫోన్ చేసి టెన్షన్ పడొద్దు అని చెప్పారన్నాడు.



# బిజినెస్ న్యూస్



## స్టూడెంట్స్‌కు అడోబ్ గుడ్‌న్యూస్.. ఈ యాప్స్ ఫ్రీ

ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అడోబ్ గుడ్‌న్యూస్ చెప్పింది. తన AI-ఆధారిత క్రియేటివ్, ప్రొడక్టివిటీ టూల్స్‌ను ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపింది. భారత్ మండపంలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026లో భాగంగా ఈ ప్రకటన చేసింది. ఈ ఆఫర్‌లో భాగంగా అడోబ్ ఫోటోషాప్, అక్రోబాట్, అడోబ్ ఫైర్‌ఫ్లై టూల్స్‌ను భారత్‌లోని గుర్తింపు పొందిన విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఉచితంగా పొందొచ్చు. సాఫ్ట్‌వేర్ యాక్సెస్‌తో పాటు, ఈ టూల్స్ ఉపయోగించడంపై శిక్షణ, కరిక్యులమ్, సర్టిఫికేషన్ కూడా అడోబ్ అందించనుంది. కంటెంట్ క్రియేటర్ ల్యాబ్ సదుపాయం ఉన్న 15వేల స్కూళ్లు, 500 కళాశాలల్లో ఉన్న విద్యార్థులకు ఈ సౌలభ్యం లభిస్తుంది. దీంతో పాటు నాస్కామ్‌తో కలిసి AI-ఫస్ట్ లెర్నింగ్ కోర్సులు, సర్టిఫికేషన్లను కూడా అడోబ్ అందించనుంది. దీన్ని అడోబ్ వ్యూహాత్మక పెట్టుబడిగా అభివర్ణించింది. భారతదేశంలోని లక్షలాది మంది విద్యార్థులకు సృజనాత్మకతను పెంచేందుకు అడోబ్ తనవంతు కృషి చేస్తోందని, AI నైపుణ్యాలను పొందడంలో సహకరిస్తోందని అడోబ్ ఛైర్మన్, సీఈఓ శంతను నారాయణ్ పేర్కొన్నారు.

## మార్కెట్‌కు యుద్ధ భయాలు.. 8 లక్షల కోట్లు ఆవిరి

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా పతనమయ్యాయి. బ్యాంకింగ్, మెటల్, ఆటో, ఎఫ్ఎంసీజీ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తడంతో సూచీలు కుదేలయ్యాయి. ఇరాన్‌పై ఏ క్షణంలోనైనా అమెరికా దాడి చేస్తుందన్న భయాలు, ఫెడ్ వడ్డీ రేట్లపై గందరగోళం కారణంగా సూచీలు నేలచూపులు చూశాయి. దీంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. మదుపర్ల సంపద దాదాపు రూ.8 లక్షల కోట్లు ఒక్కరోజులోనే ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.472 లక్షల కోట్ల నుంచి రూ.464 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఓ దశలో 1400 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 25,500 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 83,969.82 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,734.25) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపు లాభాల్లో కదలాడిన సూచీ.. క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఈ క్రమంలో ఇంట్రాడేలో 82,264.20 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1236.11 పాయింట్ల నష్టంతో 82,498.14 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 365 పాయింట్ల నష్టంతో 25,454 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్కటంటే ఒక్కటీ లాభపడలేదు. ఇండిగో, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, బీఈఎల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

ప్రధాన కారణాలు ఇవే..


ఇరాన్‌పై ఏ క్షణంలోనైనా అమెరికా దాడికి పాల్పడొచ్చనే భయాలు మన మార్కెట్ సూచీల పతనాన్ని శాసించాయి. ఓ వైపు పశ్చిమాసియాలో అమెరికా తన సైనిక బలాన్ని మోహరిస్తుండగా.. ఇరాన్ తన అణుస్థావరాలను రక్షించుకొనే పనిలో పడింది. దీనికితోడు ఉక్రెయిన్- రష్యా మధ్య అమెరికా మధ్యవర్తిత్వంలో జరుగుతున్న శాంతి చర్చలు కొలిక్కి రాకపోవడమూ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.



అమెరికా ఫెడ్‌కు సంబంధించిన మినిట్స్ తాజాగా బయటికొచ్చాయి. వడ్డీ రేట్ల తగ్గింపు విషయంలో ఫెడ్ అధికారుల విషయంలో భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి. తదుపరి ద్రవ్యోల్బణ గణాంకాలు వచ్చేంత వరకు వేచి చూడాలని కొందరు అభిప్రాయపడుతుండగా.. మరికొందరు మాత్రం ద్రవ్యోల్బణం తిరోగమనం పట్టేంత వరకు వడ్డీ రేట్లు తగ్గించకూడదన్న అభిప్రాయంతో ఉన్నారు. దీర్ఘకాలం పాటు అమెరికా వడ్డీ రేట్లు తగ్గించకపోతే భారత్ వంటి వర్ధమాన మార్కెట్‌లకు నిధుల ప్రవాహం తగ్గుముఖం పడుతుంది.

పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకొన్న వేళ అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70 డాలర్ల మార్కును దాటింది. దిగుమతులపై ప్రధానంగా ఆధారపడే మన దేశానికి ఇది ప్రతికూలాంశం. పైగా సెన్సెక్స్, నిఫ్టీ ఇటీవల వరుస లాభాల వేళ మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, మార్కెట్ సూచీలను ముందుకు నడిపించే పాజిటివ్ అంశాలేవీ లేకపోవడంతో మార్కెట్ సూచీలు భారీగా నష్టపోయాయి.


## కెమెరా ప్రియుల కోసం వివో వీ70, వీ70 ఎలైట్



ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ వివో కెమెరా ప్రియుల కోసం దేశీయ మార్కెట్‌లోకి రెండు కొత్త స్మార్ట్‌ఫోన్లను లాంచ్ చేసింది. తన వీ సిరీస్‌లో వీ70, వీ70 ఎలైట్ పేరిట రెండు స్మార్ట్‌ఫోన్లను విడుదల చేసింది. ఇందులో వీ70 ఎలైట్ హైఎండ్ కాన్ఫిగరేషన్‌తో కూడిన ఫోన్. ఈ రెండు ఫోన్లూ జీస్ (Zeiss) పార్ట్‌నర్‌షిప్‌తో వస్తుండడం విశేషం. 6,500 ఎంఏహెచ్ బిగ్‌బ్యాటరీతో, స్నాప్‌డ్రాగన్ ప్రాసెసర్‌తో వస్తున్న ఈ ఫోన్ల వివరాలు ఇప్పుడు చూద్దాం.

వివో వీ70, వీ70 ఎలైట్ రెండూ ఆండ్రాయిడ్ 16తో కూడిన ఆరిజన్‌ఓఎస్ 6తో పనిచేస్తాయి. వీటికి నాలుగేళ్ల పాటు ఓఎస్ అప్‌డేట్స్, ఆరేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ చెబుతోంది. రెండు ఫోన్లలోనూ 6.59 అంగుళాల వీఎం9 అమోలెడ్ డిస్‌ప్లే ఇచ్చారు. 120హెట్జ్ రిఫ్రెష్ రేటుకు, 5000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌కు సపోర్ట్ చేస్తాయి. ఐపీ68, ఐపీ69 రేటింగ్‌తో వస్తున్నాయి. వివో వీ70లో స్నాప్‌డ్రాగన్ 7 జన్ 4 ప్రాసెసర్ అమర్చగా.. వీ70 ఎలైట్‌లో స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జన్ 3 చిప్‌సెట్‌ను అమర్చారు. రెండు ఫోన్లలోనూ జీస్ పార్ట్‌నర్‌షిప్‌తో కూడిన ట్రిపుల్ కెమెరా సెటప్ ఉంది. 50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 50 ఎంపీ టెలి ఫొటోలెన్స్, 8 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా ఇచ్చారు. రెండు ఫోన్లలోనూ 50 ఎంపీ ఫ్రంట్ కెమెరా ఇచ్చారు. 6,500 ఎంఏహెచ్ బ్యాటరీ, 90వా ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయంతో తీసుకొచ్చారు. ఈ ఫోన్ల బరువు 194 గ్రాములు. ఇక ధర విషయానికొస్తే.. వివో వీ70 రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీ+ 256జీబీ వేరియంట్ ధర రూ.45,999గా కంపెనీ నిర్ణయించింది. 12జీబీ+ 256జీబీ వేరియంట్ రూ.49,999కు లభిస్తుంది. వీ70 ఎలైట్ మొత్తం మూడు వేరియంట్లలో లభ్యమవుతుంది. 8జీబీ+ 256జీబీ వేరియంట్ ధరను రూ.51,999గా కంపెనీ పేర్కొంది. 12జీబీ+ 256జీబీ వేరియంట్ ధర రూ.56,999, 12జీబీ+ 512 జీబీ వేరియంట్ ధర రూ.61,999గా నిర్ణయించింది. ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యెస్ బ్యాంక్ కార్డులపై 10 శాతం వరకు కంపెనీ డిస్కౌంట్ అందిస్తోంది. ఫ్లిప్‌కార్ట్, వివో ఆన్‌లైన్ స్టోర్లలో లభ్యం కానున్నాయి.

## ఏఐ రాకతో లేఆఫ్‌ల్లోనూ పోటీ: హెచ్చరించిన అమెరికా వ్యాపారవేత్త



కృత్రిమమేధతో ఉద్యోగాలు పోతాయనే ఆందోళన రోజురోజుకూ తీవ్రమవుతోంది అమెరికా వ్యాపారవేత్త ఆండ్రూ యాంగ్ చేసిన వ్యాఖ్యలు అందుకు తగ్గట్టే ఉన్నాయి. రానున్న 12-18నెలల్లో లక్షల ఉద్యోగాలు పోతాయని, వాటిల్లో భారీ సంఖ్యలో వైట్‌కాలర్ జాబ్స్ ఉంటాయని జోస్యం చెప్పారు. కోడర్స్, మార్కెటర్స్ (ప్రకటనల విభాగ సిబ్బంది), మిడిల్ మేనేజర్లు, కాల్ సెంటర్ సిబ్బంది అందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఒక సంస్థ తన ఉద్యోగుల సంఖ్యలో కోతపెడితే.. ప్రత్యర్థులు కూడా అలాంటి నిర్ణయాలు అమలు చేయాల్సిన ఒత్తిడి తలెత్తుతుందన్నారు. "సిబ్బంది సంఖ్యను తగ్గించుకుంటే స్టాక్‌మార్కెట్ సానుకూలంగా స్పందిస్తుంది. లేకపోతే భిన్నంగా ఉంటుంది. దాంతో ఇదొక పోటీగా మారుతుంది" అని యాంగ్ అభిప్రాయం వ్యక్తంచేశారు. నాన్ టెక్నికల్ విభాగంలో కూడా ఏఐ ప్రభావం ఉంటుందని యాంగ్ వెల్లడించారు. "డ్రై క్లీనర్, డాగ్ వాకర్, హెయిర్‌స్టైలిస్ట్ లాంటి ఉద్యోగాల్లో కొందరు ఉన్నారనుకుందాం. ఇతర ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నవారికి ఉపాధిపోతే ఆ ప్రభావం ఈ చిన్న ఉద్యోగస్థులపై పడుతుంది. ఉతకడానికి బట్టలు ఇవ్వరు. వారి కుక్కలను వారే తీసుకువెళ్తారు.

## అలరించిన సాన్విత సూర్యకుమార్ యోగ-నాట్య సమ్మేళనం



**శ్రీకాళహస్తి రూరల్, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తి దేవస్థానం ఆవరణలోని ధూర్జటి కళా ప్రాంగణంలో సాన్విత సూర్యకుమార్ యోగ-నాట్య సమ్మేళనం కార్యక్రమం గురువారం అత్యంత మనోరంజకంగా జరిగింది. ఆధ్యాత్మికతకు కళారూపాల సౌందర్యాన్ని జోడిస్తూ యోగ, నాట్యం కలిపిన వినూత్న కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని మాస్టర్ లావణ్య శిష్య బృందం యోగాసనాలను నృత్య భంగిమలతో సమన్వయం చేసి ప్రదర్శించారు. ఓం నమశ్శివాయ నాదాల మధ్య సాగిన ఈ ప్రదర్శనలో శివతాండవం, నటరాజ భంగిమలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యోగాసనాల ద్వారా శరీర సౌష్టవం, నాట్యంతో భావవ్యక్తీకరణను చూపుతూ కళాకారులు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆస్వాదించారు. కార్యక్రమం అనంతరం ఆలయం తరపున ట్రస్ట్ బోర్డు మెంబర్ దండి రాఘవయ్య మరియు ఆలయ అధికారులు చిన్నారిని, మాస్టర్ లావణ్యను చిరు సత్కారం, షీల్డ్, సర్టిఫికేట్, ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా చిన్నారులు మాట్లాడుతూ యోగ శరీరానికి ఆరోగ్యం అందిస్తే, నాట్యం మనసుకు ఆనందం ఇస్తుందని, రెండింటి సమ్మేళనం సంపూర్ణ జీవన విధానాన్ని తెలియజేస్తుందని తెలిపారు.

## పీఎం ఆవాస్ యోజన హౌసింగ్ స్కీమ్ మంజూరు పత్రాలు పంపిణీ



**తిరుపతి,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నగరంలో సొంత స్థలం కలిగి ఉండి 2025-26కి గాను గత సంవత్సరంలో దరఖాస్తులు సమర్పించిన లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 స్కీము కింద మంజూరైన ఇళ్ల లబ్ధిదారులకు నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 హౌసింగ్ స్కీం ద్వారా తిరుపతి నగరంలో సొంత స్థలం కలిగి ఉండి 2025లో అప్లికేషన్ పెట్టుకున్న దాదాపు 130 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరయ్యాయని, వాటిని లబ్ధిదారులు సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రూ.లక్ష 50 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.ఒక లక్ష, మొత్తం రూ.2 లక్షల 50 వేలు లబ్ధిదారులకు సబ్సిడీ రూపంలో చెల్లిస్తాయన్నారు. దీంతో పాటు లబ్ధిదారులు సొంతంగా కొంత డబ్బును వెచ్చించి ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. పట్టాలు తీసుకున్న లబ్ధిదారులందరూ ఈనెల 31 లోపు నిర్మాణాలు ప్రారంభించాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, జిల్లా హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఈఈ శ్రీరాములు రెడ్డి, డి.ఈ రమణయ్య, హౌసింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ కాటమరాజు, ఏఈ సంతోష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## టిటిడి మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘ నూతన కార్యవర్గ ఎంపిక



**తిరుపతి,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** టీటీడీ మహిళ ఉద్యోగుల హక్కుల కోసం పనిచేస్తామని టిటిడి మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకురాండ్రు అన్నారు. స్థానిక వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో టిటిడి మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాటా గుణశేఖర్ గౌరవాధ్యక్షుడుగా ఏర్పాటైన నూతన కార్యవర్గం అధ్యక్షురాలిగా ఏ ఆదిలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా శ్రీలక్ష్మి, కోశాధికారిగా వి కృష్ణవేణిలు ఎన్నికయారు. అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రతిభ భారతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తిరుమలమ్మ, ఉపాధ్యక్షులుగా వి.భూదేవి, మనిషా, కుమారి, సుభాషిణి, కమలమ్మ, లావణ్య బిందు, మాధవి, విజయలక్ష్మి, సునీత లను ఎన్నుకున్నారు. ప్రియా, షర్మిల, ఉషా, హేమలత, కళావతమ్మ, ప్రియాంక, కృష్ణవేణి, అమృత, గౌరిలు సంయుక్త కార్యదర్శులుగా, నాగవేణి, కుమారి, జ్యోతి, జయలక్ష్మి, చిట్టెమ్మ, రమాదేవి, లోకేశ్వరి, లేపాక్షి, నాగరత్నమ్మ, సావిత్రమ్మ, ప్రసన్న, విమల కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. టీటీడీలో రెండు వేల మంది మహిళ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం ప్రకటించింది.




## ముక్కంటి సేవలో సినీ నటి శ్రేయ



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శివయ్య దర్శనం మనస్సుకు ఎంతో ప్రశాంతతను ఇస్తుందని సినీ నటి శ్రేయ తెలిపారు. ఆమె గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని గురుదక్షిణామూర్తి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థప్రసాదాలు బోర్డు సభ్యులురాలు కోలా వైశాలి అందజేశారు. శ్రేయ మీడియాతో మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శివపార్వతుల గిరి ప్రదక్షిణ కు వచ్చినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో పరిమళిస్తున్న పుష్పాలు

**-ఏటా 2.70 లక్షల కిలోల పుష్పాల వినియోగం -ప్రతిరోజూ 300 కిలోల పుష్పాలతో పుష్ప కైంకర్యం**

**-భక్తి, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనంతో 61 ఎకరాల్లో విస్తరించిన టీటీడీ ఉద్యానవనాలు**



**తిరుమల, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పురాణాల్లో పుష్ప మండపంగా పిలువబడిన కలియుగ వైకుంఠమైన తిరుమల క్షేత్రంలో శ్రీవారి పుష్ప కైంకర్యానికి విశేష ప్రాధాన్యత ఉంది. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా నభూతో న భవిష్యత్ అన్న చందంగా తిరుమలలో స్వామివారికి అనునిత్యం పుష్ప కైంకర్యాలు నిర్వహిస్తుంటారు. అంతటి ప్రాముఖ్యత కలిగిన పుష్ప కైంకర్యాలకు నిర్విఘ్నంగా పుష్పాలను సరఫరా చేస్తూ స్వామివారి పుష్ప కైంకర్యాలకు టీటీడీ ఉద్యానవన విభాగం వెన్నుముకగా నిలుస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యానవన విభాగం 1991 నుండి తిరుమల, తిరుపతిలోని ఉద్యానవనాల అభివృద్ధి, సంరక్షణతో పాటు శ్రీవారి ఆలయానికి అవసరమైన పుష్పాల సరఫరాలో కీలక పాత్ర పోషిస్తోంది. తిరుమల, తిరుపతిలో కలిపి మొత్తం 61 ఎకరాల విస్తీర్ణంలో భక్తి, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనంతో టీటీడీ ఉద్యానవనాలు విస్తరించి ఉన్నాయి. ఇందులో 54 ఎకరాలు అలంకార ఉద్యానవనాలు, మిగిలిన 7 ఎకరాలు పుష్పోత్పత్తి తోటలుగా వినియోగంలో ఉన్నాయి. తిరుమలలో ఏడాదికి దాదాపు 450కు పైగా ఉత్సవాలు, వైదిక కార్యక్రమాలు నిర్వహించబడుతున్న నేపథ్యంలో, పుష్పాల అవసరం భారీ స్థాయిలో ఉంటుంది. శ్రీవారి ఆలయం, ఉప ఆలయాలకు సంవత్సరానికి సుమారు 2.60 లక్షల నుంచి 2.70 లక్షల కిలోల పుష్పాలు అవసరమవుతుండగా, ప్రతిరోజూ నిత్య ధూపదీప నైవేద్యాలకు సగటున 300 కిలోల పుష్పాలు వినియోగిస్తున్నారు. తిరుపతిలోని స్థానిక ఆలయాలు, బయటి దేవాలయాల అవసరాలకు అదనంగా సంవత్సరానికి సుమారు 3 లక్షల కిలోల పుష్పాలు సరఫరా అవుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశ, విదేశాల నుండి పుష్పాలను సేకరించడంతో పాటు ఎప్పటికప్పుడు పుష్పాలను సరఫరా చేసేందుకు శ్రీవారి పుష్ప కైంకర్యంలో టీటీడీ ఉద్యానవన విభాగం విశేష కృషి చేస్తోంది. బ్యాంకాక్, మలేషియా, ఇంగ్లాండ్, అమెరికా వంటి దేశాల నుండి కూడా నాణ్యమైన పుష్పాలను సేకరిస్తూ టీటీడీ ఉద్యానవన విభాగం స్వామివారి కైంకర్యాలకు పుష్పాలను సరఫరా చేస్తోంది. ప్రతి ఏడాది కార్తీక మాసంలో వచ్చే శ్రీవారి జన్మ నక్షత్రమైన శ్రవణ నక్షత్రం రోజున నిర్వహించే పుష్పయాగ మహోత్సవానికి 16 నుండి 18 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలను సేకరించడం జరుగుతోంది. ఆరోజున స్వామివారికి ప్రతిరోజూ సమర్పించే అన్ని రకాల పుష్పాలు, పత్రాలను దాదాపు 10 టన్నులు సేకరించి పుష్ప కైంకర్యం చేసేందుకు టీటీడీ ఉద్యానవన విభాగం కీలక పాత్ర పోషిస్తోంది. టీటీడీ మూడు మార్గాల్లో పుష్పాలను సమకూర్చుకుంటోంది. టీటీడీ సొంత పుష్ప తోటలు, భక్తుల విరాళాలు మరియు రిజిస్టర్డ్ రైతు సంఘాల ద్వారా కొనుగోలు చేసి పుష్పాల సరఫరా నిర్వహిస్తున్నారు.

ఇదే విధంగా, తిరుమల, తిరుపతి పరిసరాల్లోని అలంకార ఉద్యానవనాలు, సర్కిళ్ల సంరక్షణలో దాతల పాత్ర విశేషంగా ఉంది. మొత్తం 20 ప్రాంతాల్లో దాతల సహకారంతో ఉద్యానవనాల సంరక్షణ జరుగుతుండగా, ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో మరో 16 ప్రాంతాల్లో ప్రత్యక్షంగా నిర్వహణ చేపడుతున్నారు. గీతోపదేశం పార్క్, నామాల పార్క్, గరుడ సర్కిల్, లేపాక్షి సర్కిల్, శ్రీవారి పుష్ప ఉద్యానవనం వంటి ప్రాంతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. టీటీడీ ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రకృతి అందాలతో కూడిన ఉద్యానవనాలను పరిరక్షిస్తూ, భక్తులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందిస్తూ టీటీడీ ఉద్యానవన విభాగం ఆదర్శంగా నిలుస్తోంది.

## భారీగా తరలివచ్చిన భక్త కోటి

**- శాస్త్రోక్తంగా నాగవల్లి తంతు**

**- శివనామ స్మరణలతో పులకించిన కైలాసగిరులు**





**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శివనామ స్మరణలతో శ్రీకాళహస్తితో పాటు కైలాసగిరులు పులకించి పోయాయి. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కైలాసగిరి ప్రదక్షిణోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. నిర్దేశిత సమయానికి ఆలయం నుంచి సోమస్కంద మూర్తి, జ్ఞానాంబిక ఉత్సవ మూర్తులకు వెండి ఉడుపులతో విశేష అలంకరణలు చేపట్టారు. సంక్రాంతి తరువాత రోజున కనుమ పండుగ సందర్భంగా బ్రహ్మోత్సవాల జరిగే కళ్యాణానికి ఆహ్వానించిన స్వామి అమ్మవార్లు కళ్యాణం అయ్యాక అలాగే గురువారం కైలాసగిరుల్లోని సర్వదేవత సమూహాలను, యక్షులు, కిన్నెర, కింపురాషాది దేవతలకు వీడ్కోలు పలికారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఎక్కువగా భజన బృందాలు విశేష బొమ్మల ఆకృతలతో పట్టణ వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులతో పాటు సారె ను సమర్పించి మొక్కులు సమర్పించారు.

**శాస్త్రోక్తంగా నాగవల్లి తంతు:** హిందూ సంప్రదాయ ప్రకారం వివాహం పూర్తయ్యాక నల్ల పూసలతో నాగవల్లి బొట్టును ధరించడం సంప్రదాయం ఈ సందర్భంగా నవ వదువైన జ్ఞానాంబికకు బేరి వంశీయులు అనాదిగా నల్లపూసలు అందజేస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం వీరు తయారు చేయించిన నల్లపూసల దండలు ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్ అమ్మవారిని అలంకరించారు. 25 కిలోమీటర్ల పొడవున సాగిన కైలాసగిరి ప్రదక్షిణోత్సవంతో పల్లె సీమలన్నీ పులకించిపోయాయి. శ్రీపాద కూలీలకు ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు అధికారులు దగ్గరుండి భోజనం ఏర్పాట్లు పర్యవేక్షించారు ఈ ఉత్సవ నిర్వహణ కర్త మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డితో పాటు వారి కుటుంబీకులు, ఆలయ చైర్మన్ కొట్టేసాయి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ దంపతులు,ఈవో బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాదోపాసన పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీడీసీఎల్ సిఎండి

**-ఈనెల 21న ఒంటిమిట్ట, 22న రాజంపేటలో నాదోపాసన కార్యక్రమాలు**



**తిరుపతి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శ్రీ వాగ్దేవి కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'నాదోపాసన' పోస్టర్లను ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదుకు చెందిన శ్రీ వాగ్దేవి కళా సమితి ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ క్షేత్రాలైన ఒంటిమిట్ట, తాళ్లపాక, భద్రాచలం తదితర ఆలయ ప్రాంగణాల్లో శాస్త్రీయ సంగీతం, సాహిత్యాల పునరుజ్జీవనమే లక్ష్యంగా నాదోపాసన శ్రేణి ద్వారా శాస్త్రీయ సంగీత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ క్రమంలో ఐఈ నెల 21న ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయ ప్రాంగణంలో శాస్త్రీయ సంగీత కచేరీ, హరికథను నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 22న రాజంపేటలోని అన్నమయ్య ధ్యాన మందిరంలో తిరుపతికి చెందిన సాంప్రదాయ పాఠశాల విద్యార్థులచే అన్నమాచార్య సంకీర్తనల గాన కచేరీ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమాలను వరుసగా 24 వేల శ్లోకాలను సంస్కృతంలో రచించిన వాల్మీకి రామాయణాన్ని యధాతథంగా తెలుగులోకి అనువదించి "ఆంధ్ర వాల్మీకి"గా ప్రఖ్యాతిగాంచిన వావిలికొలను సుబ్బారావు, శ్రీమద్భాగవతాన్ని ఆంధ్రీకరించిన బమ్మెర పోతన, తొలి వాగ్గేయకారుడు, పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల స్మారకార్థం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకొని, భగవంతుడి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శ్రీ వాగ్దేవి కళా సమితి ప్రతినిధులతో పాటు ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి, సిహెచ్ రామచంద్రరావు, ఎం.మురళి కుమార్, కంపెనీ సెక్రటరీ బివిఎస్ ప్రకాష్, ఎస్ఈ సివిల్‌డి.తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుకు దాతల సహకారం



**ఓజిలి, ఫిబ్రవరి 19 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మండలం లోని చిలమానుచేను గ్రామానికి చెందిన తలారి నాగరాజు గూడూరు ఎలక్ట్రానిక్ మీడియా లో పనిచేస్తున్నాడు. అతనికి మధుమేహం ఎక్కువ కావడంతో కిడ్నీలు పాడయ్యాయి. అంతే కాకుండా కంటి చూపు కూడ తగ్గింది. నిరుపేద కుటుంబ కావడంతో సరైన వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో నాగరాజు కుటుంబం ఉంది. ఈ నేపథ్యంలో భాగంగా గూడూరుకు చెందిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పలువురు స్పందించారు. రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు రూ.15 వేలు, పెన్వర్ కంపెనీ డైరెక్టర్ గంటా మధు క్రిష్ణ మరో రూ.15 వేలను అందజేశారు. రూ.30 వేల నగదును నాగరాజు కుటుంబానికి గురువారం అందజేశారు. దాతలు స్పందించి నాగరాజు వైద్యానికి సాయం అందించాలని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆల్తాఫ్, అనీల్, రఘు, సతీష్, మస్తాన్ తదితరులు కోరారు.

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from D.No. 19-9-3A/1, Jayanagar, Ramanuja Circle, Tirupati - 517501 and Printed at SKYLINE Press, D.No. 19-9-3A/1, Jaya Nagar, Tirupati- 517501, Associate Editor: K. Neeraja, Ph:0877-2239899, email : netimanadesamdailytpt@gmail.com; Postal Reg. No TRP/139/2025-2027